ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. B-640

★★★ Telephones: 74212, 74343

శస్త్ర చికిత్సద్వారా సెక్స్ మార్పు

బాంకాక్, జులై 3—ఇక్కడ 23 సంవత్సరాల యువకుడు ఒకడు వుండేవాడు. అతనికి ఎండుచేపనో లేన రూపుమీద అంతులేని కోపం వచ్చింది. మనిషిగా మారకపోతే ఆత్మహత్య చేసుకొనే దుస్సాహసానికి కూడా పాల్పడేటానికి ప్రయత్నించాడు. అతనిపట్ల కరుణతో డాక్టర్లు శస్త్ర చికిత్సచేసి, స్త్రీగా చేయడంలో కృతకృత్యులైనారు. దాదాపు పి. ఐశ్వర్యా తాను విషయాన్ని తెల్పుతూ లెక్ హోక్కమ్ అనేవ్యక్తి శస్త్రచికిత్స చేయడానికి క్రిందటి జనవరినుంచి ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్పాడు. ఆపరేషన్ విజయవంతమైనట్లు, లెక్‌ను అనుబంధాలలో అనుమతి నుంచి విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపాడు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122640

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాదు * సికింద్రాబాదు * విజయవాడ * విశాఖపట్నం * గుంటూరు

సంపుటి 13 :: సంచిక 4 | విజయవాడ, జులై 4, 1972 మంగళవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

సుస్థిర శాంతికై ఇండియా, పాక్‌ల దీక్ష

శాంతియుత సంప్రతింపుల ద్వారా అన్ని వివాదాల పరిష్కారానికి

సిమ్లా ఒప్పందంలో ఉభయదేశాల అగ్రనాయకుల అంగీకారం

అంతర్జాతీయ సరిహద్దుకు సేనల ఉపసంహరణకు నిర్ణయం

కాశ్మీర్‌లో డిసెంబర్ యుద్ధంనాటి అధీన రేఖకి కట్టుబడి వుండాలని ఇందిర, భుట్టోల ఏకాభిప్రాయం

సిమ్లా, జులై 3—

ఇండియా—పాకిస్తాన్‌ల మధ్య సమస్యలను శాంతియుతంగా, ద్వైపాక్షిక చర్చలద్వారా పరిష్కరించుకొనడంద్వారా సుస్థిర శాంతి సాధనకు ఉభయ దేశాలు దీక్ష వహించాయి. ప్రధాని ఇందిరా గాంధీ, ప్రెసిడెంట్ భుట్టోల మధ్య కుదిరిన సిమ్లా ఒప్పందంలో ఇది వ్యక్తమైంది.

ఈ వంది మేరకు ఒక్క జమ్మూ-కాశ్మీర్ మినహా మిగతా చోట్ల అంతర్జాతీయ సరిహద్దుకు అవల తమ తమ భూభాగాలకు భారత, పాకిస్తాని సేనలు ఉపసంహరించబడనున్నాయి.

"1971 డిసెంబరు 17 నాటి కాల్పుల విరమణ సందర్భంగా ఏర్పడిన అదీరేఖ లేదా బెదరింపుంద్వారాగాని బలప్రయోగంద్వారాగాని మార్పుడానికి ప్రయత్నించరాదని ఒప్పుదలైనాయి.

"పరస్పరం విభేదాలున్నప్పటికీ చర్చలద్వారా పరిష్కారం చేస్తాం" అని మార్పుడానికి ప్రయత్నించరాదని ఒప్పుదలైనాయి.

ఒప్పందం అమలులోకి వచ్చినప్పుడు ప్రారంభమై, 30 రోజులలోగా సేనల ఉపసంహరణ పూర్తికాగలదని ఒప్పందంలో వుంది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మౌలిక సమస్యగా ప్రెసిడెంట్ భుట్టో పేర్కొన్న జమ్మూ-కాశ్మీర్‌లో కడదిన ఎడాది డిసెంబర్ 17 నాటికి అదీరేఖ వున్న రేఖను ఉభయులూ గౌరవించాలని అంగీకరించడం జరిగింది.

ఇండియా ఖాళీచేయనున్న ప్రాంతం

దీని ప్రకారం ఇండియా యుద్ధకాలంలో పంజాబ్, కచ్, సింధ్‌లలో ఆక్రమించుకున్న 5,139 చదరపు మైళ్ళ పాకిస్తానీ భూభాగం నుంచి సేనలను ఉపసంహరించుకోవలసి వుంటుంది.

అదే సమయంలో యుద్ధ కాలంలో పంజాబ్, రాజస్థాన్‌లోని గంగానగర్‌లో కాన్పమించుకొన్న ఇండియా భూభాగం నుంచి పాకిస్తాన్ 69 చదరపు మైళ్ళ ప్రాంతం ఖాళీ చేయవలసి వుంటుంది.

యుద్ధ ఖైదీల సమస్యపై చర్చలు

భుట్టో బాంగ్లాదేశ్ కోరుతున్న యుద్ధ ఖైదీల సమస్యపై ఒప్పందంలో ఎటువంటి నిర్ణయమూ లేదు, అయితే ఈ సమస్యను అధికారులు చర్చించనున్నారని ఒప్పందం పేర్కొన్నది.

ఇండో-పాకిస్తాన్ ఒప్పందం వివరాలు

సిమ్లా, జులై 3—ఉభయదేశాల సంపూర్ణ అంగీకారం, పరస్పరానికి వ్యక్తపరచిన ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించాయి.

పరస్పరం మైత్రీ పూర్వకమైన, సత్సంబంధాలు పెంపొందించుకుని, ఉపఖండంలో సుస్థిర శాంతిసాధనకు కృషిచేయాలనియు ఉభయ దేశాలు ఒప్పందానికి వచ్చాయి.

ద్వైపాక్షిక చర్చలు

తమ విభేదాలను ద్వైపాక్షిక సంప్రతింపులద్వారా, శాంతియుత మార్గాలద్వారా లేదా ఉభయుల్లో ఆమోదయోగ్యమైన ఇతర శాంతి మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఉభయదేశాల మధ్య వున్న ఏ సమస్య విషయంలో నైనాసరే ఆ సమస్య తుది పరిష్కారం జరిగేంతవరకు ఏ పక్షమూ పరిస్థితిని తనంతట తాను మార్చరాదు. శాంతియుత, సద్భావపూరిత సంబంధాలను కొనసాగడానికి ప్రతిబంధకమైన తప్పులకు దిగడాన్ని లేదా ప్రోత్సహించడాన్ని ఉభయ దేశాలు నిరోధించగలవు

కడదిన పాతిక సంవత్సరాలుగా ఉభయ దేశాల మధ్య సంబంధాలను చెడగొట్టిన మౌలిక సమస్యలను, కారణాలను శాంతియుత మార్గాలద్వారా పరిష్కరించుకోవాలని ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించాయి.

పరస్పరం గౌరవం

జాతీయ సమైక్యతను ప్రాదేశిక సమగ్రతను, రాజకీయ స్వాతంత్ర్యాన్ని, పరస్పరం గౌరవించుకోవాలని ఉభయదేశాలు అంగీకరించాయి.

సేనల ఉపసంహరణ

ఇండియా, పాకిస్తాన్ సేనలు అంతర్జాతీయ సరిహద్దుకు తమ తమ ప్రాంతాల వైపు ఉపసంహరించుకోవాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఉభయ సమ్మతి అమోదించిన పరిస్థితికి భిన్నంగా కాకుండా, జమ్మూ - కాశ్మీర్‌లో కడదిన డిసెంబర్ 17 నాటి కాల్పుల విరమణ పరిస్థితి ఎలిగంగా అవతరించిన అదీన రేఖకి లైన్ ఆఫ్ కంట్రోల్‌ని ఉభయ సమ్మతి గౌరవించాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఈ ఒప్పందం అమలులోకి వచ్చిన పదిరోజులలోపుగా ఉపసంహరణ ప్రారంభం కావాలని, ఈ ఉపసంహరణ కార్యక్రమం ఒప్పందం అమలులోకి వచ్చినదినం లగాయతు 30 రోజుల వ్యవధిలోగా పూర్తి కావాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

సమితి ప్రమేయానికు అనుగుణంగా....

ఉభయదేశాలు ఐక్యరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణంగా వ్యవహరించి దేశం ప్రాదేశిక సమగ్రతకు, రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా బెదరింపులకుగాని

(మిగతా 2 వ పేజీలో)

జర్నలిస్టు కలంతో శ్రీ భుట్టో సంతకం

సిమ్లా, జులై 3—గత రాత్రి ఉభయదేశాల నాయకుల మధ్య జరిగిన సమావేశం పేజీల ఒప్పందంపై పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ జుల్ఫీ, ఎ. భుట్టో ఢిల్లీ జర్నలిస్టు కలంతో సంతకం చేశారు.

ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు దౌత్య మర్యాదకు అధికారి దస్తూరి కలం లేకపోవడంతో, అక్కడ వున్న జర్నలిస్టు తన కలాన్ని ఇచ్చాడు.

సంతకాల కార్యక్రమం పూర్తి అయిన తరువాత ఫొటో తీయకోవడానికి వీలుగా శ్రీ భుట్టో, ప్రధాని శ్రీమతి గాంధీ నిలబడినప్పుడు, తన కలంతో సంతకం చేశారని జర్నలిస్టు శ్రీ భుట్టోకు గుర్తు చేశారు. "అవునా అయితే అభిప్రాయం" అని భుట్టో అన్నాడు

గత శనివారంనాడు శిఖరాగ్ర చర్చల అనంతరం తిరిగివెళ్లడం చేసుకొంటున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో. చిత్రంలో విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పార్మార్ ప్రభృతులను కూడా చూడవచ్చు

సిమ్లా ఒప్పందం ధ్రువీకరణకు పాక్ నేషనల్ అసెంబ్లీ సమావేశం

జులై 10వతేదీన ఏర్పాటుచేస్తున్నట్టులాహోర్ తిరిగి వెళ్ళగానే ప్రెసిడెంట్ భుట్టో ప్రకటన

"సిమ్లా ఒప్పందం దీర్ఘయాత్రలో ఒక ముందడుగు"

న్యూఢిల్లీ, జులై 3—

సిమ్లా ఒప్పందాన్ని ధ్రువీకరించడానికి పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని జులై పదవ తేదీన ఏర్పాటు చేస్తున్నట్టు ప్రెసిడెంట్ భుట్టో లాహోర్ విమానాశ్రయంలో విలేకరులతో మాటాడుతూ చెప్పారు.

అంతకుముందు సిమ్లానుంచి స్వదేశానికి బయలుదేరి వెడుతూ చండీఘర్ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు విలేకరులతో మాటాడుతూ, ఇండియా—పాకిస్తాన్ ఒప్పందం "దీర్ఘకాల ప్రయాణంలో ముఖ్యమైన ముందడుగు" అని వర్ణించారు.

ఒప్పందంపై నేషనల్ అసెంబ్లీ బహిరంగంగా తన్నిక్షరించినట్లు అయితే దీన్ని ఆట్టి రెడియో పాకిస్తాన్ తెలియజేసింది.

సిమ్లా యాత్రకు బయలుదేరి వెళ్ళబోయే ముందు పాకిస్తాన్ ప్రజలను చేసిన వాగ్దానాలన్నింటినీ పూర్తిజేశానని, మౌలిక సూత్రాలపై రాజీపడ్డ దేనీ అయినా చెప్పారు.

మౌలిక సూత్రాల విషయంలో లేశం అంటూలేదని అయిన అన్నారు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్, ఇండియాలకు స్వంత అభిప్రాయాలు వున్నాయి అ సమస్యపై రాజీ అంటూ లేదని శ్రీ భుట్టో పేర్కొన్నారు.

భారతదేశంలో బంగ్లాదేశ్ సమస్యను గురించి చర్చించడానికి తమ ప్రజలకు హామీ ఇచ్చిన విషయం గుర్తుజేసి సిమ్లా సమావేశంలో ఆ సమస్య తర్వాతి రాలేదని ప్రెసిడెంట్ అన్నారు.

"ముఖ్యమైన ముందడుగు"

చండీఘర్, జులై 3—ఇండియా-పాకిస్తాన్ ఒప్పందం దీర్ఘ ప్రయాణంలో "ముఖ్యమైన మొదటి అడుగు" అని పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ జుల్ఫీ భుట్టో వర్ణించారు.

"ఇది ప్రారంభం మాత్రమే, ఇంకా చాలా దీర్ఘ ప్రయాణం చేయవలసివుంది" అని అయన చండీఘర్ విమానాశ్రయంలో విలేకరులతో మాటాడుతూ చెప్పారు

ఒప్పందం అరవదంపట సంతోషంగా వున్నారా అ. అనగా "సంతోషం, సంతృప్తి" వంటి పదాలను వాడడం తగదు ఇష్టంలేదని, అంతిమలక్ష్యం సాధించినప్పుడు సంతోషం కలుగుతుందని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అన్నారు.

ఒప్పందం పై వ్యాఖ్యానించడానికి శ్రీ భుట్టో మొదట అయిష్టం వెలిబుచ్చారు. అయితే చండీఘర్‌లో విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రజలతో మాట్లాడుతూ, ఇటువంటి విషయాలలో జాగ్రత్తగా వుండాలని గత అనుభవం దేలుతున్నదని, అందువల్ల ఇప్పుడు ఒప్పందంపై వ్యాఖ్యానం ఏమీ చేయదలచలేదని శ్రీ భుట్టో అన్నారు.

తాను ఒప్పందాన్ని ఇంకా చదవలేదని అయిన అన్నారు. కొద్దిసేపు తరువాత విమానాశ్రయం ని ప్రముఖుల విశ్రాంతి గృహంలో కాఫీ త్రాగుతూ విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

అంతిమంగా నిర్ణయించవలసింది ప్రజలు గనుక, ఒప్పందంపట ఉభయ దేశాల ప్రజలు ఏమనుకొంటారో చూద్దాం. తమకు కుమారి భుట్టో అభిప్రాయం వెలిబుచ్చారు.

ఎవరికి భవిష్యత్తు ఉంటుంది వారికి విశ్వ యిస్తాడు అని శ్రీ భుట్టో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాడు.

"ఏ ఒక వ్యక్తి శాశ్వత శాంతి తీసుకురాలేడు. ఎవ్వరైనా నిర్ణయించవలసింది ఒక వ్యక్తి కాదు. నిర్ణయం చేయవలసింది ప్రజలు" అని అయన అన్నారు.

సిమ్లాలో ఎలా వుంది అని అడిగిన ప్రశ్నకు, "కూడా అందంగా వుంది. భారత దేశం ఇచ్చిన అతిథ్యానికి కృతజ్ఞులు" అని పాక్ ప్రెసిడెంట్ అన్నారు.

భారతీయ పత్రికలపై వ్యాఖ్యానించమని కోరగా, "ఈసారి భారతీయ పత్రికలు తక్కువగానే ప్రవర్తించాయని శ్రీ భుట్టో అన్నారు.

విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌తో కలసి శ్రీ భుట్టో ఇక్కడకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఎంఆబ్, హరియానా గవర్నర్లు, ముఖ్యమంత్రులు, ఇండియా చీఫ్ కమిషనర్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్ స్వాగతం చెప్పారు.

కుమారి బెనజీర్‌కు నాయిక మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఆత్మారామ్ స్వాగతం చెప్పారు.

శ్రీ భుట్టో ప్రముఖుల విశ్రాంతి భవనంలోకి వెళ్లకుండా, విమానాశ్రయం వద్ద చేరిన కొద్ది మంది హర్షధ్వానాలకు చేతులు ఊపుతూ పాక్ ప్రెసిడెంట్ ప్రత్యుత్తరం చేశారు

పాకిస్తాన్ విమానంలో మాతృదేశానికి వెళ్ళబోయేముందు శ్రీ భుట్టో శ్రీ స్వర్ణ సింగ్‌తో, ఇతర భారతీయ ప్రముఖులతో కరచాలనం చేశారు

కుమారి బెనజీర్ హారం

చండీఘర్, జులై 3—గత రాత్రి సిమ్లాలో జరిగిన ఇండియా-పాకిస్తాన్ ఒప్పందంపట్ల ప్రెసిడెంట్ భుట్టో కూతురు కుమారి బెనజీర్ భుట్టో హర్షం వెలిబుచ్చారు.

ఒప్పందంపై వ్యాఖ్యానించమని కోరగా ఆ ఒప్పందంపట్ల హర్షం వెలిబుచ్చారు. ఇండియా-పాకిస్తాన్ మధ్య శాశ్వత శాంతికి సిమ్లాలో పునాది పడిందని అమె అభిప్రాయం వెలిబుచ్చారు

చండీఘర్ విమానాశ్రయంలో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఆత్మారామ్‌తో మాట్లాడుతూ కుమారి భుట్టో అభిప్రాయం వెలిబుచ్చారు.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి

ఆపన్నులకిచ్చే ప్రతి రూపాయి
అమోఘమైన ఒక పూజా పుష్పం
అగ్నిబాధితులను మించి
నేడు ఆపన్నులెవరు?

మీ విరాళాలు వెంటనే పంపండి

అగ్నిప్రమాద భీమా పథకం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు వెల్లడి

దుర్భిక్ష ప్రాంతాలలో మేనెల ఆఖరువరకు 20 కోట్లను ఖర్చు చేసినట్టు రెవిన్యూ పద్దును చర్చకు ప్రవేశపెడుతూ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వార్తాపత్రిక)

హైదరాబాద్, జులై 3—

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అగ్నిప్రమాదాలలో 25 వేలకు పైగా పూరిండ్లు దగ్ధమైనట్లు, 64 మంది మనుషులు, 400 పశువులు చనిపోయినట్లు, మొత్తంమీద నాల్గు కోట్ల రూపాయల మేరకు ఆస్తినష్టమైనట్లు ముఖ్యమంత్రి నేడు శాసనసభలో ప్రకటించారు.

రెవిన్యూ శాఖ పద్దును ప్రవేశపెడుతూ అగ్నిబాధితుల సహాయానికి ప్రభుత్వం గైకొన్న తర్యలను వివరిస్తూ ప్రభుత్వం తలపెట్టిన ఈ తర్యల నిమిత్తం రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు 30 లక్షలరూపాయల రాయితీలనివ్వడం తెలియజేశారు.

ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఈ మొత్తాన్ని ఎంచేశారో జిల్లా కలెక్టర్లు జిల్లా విధులనుంచి లేదా అత్యవసర నిధులనుంచి వెచ్చించారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

అగ్నిప్రమాద భీమా పథకాన్ని మరింత మెరుగుపరిచి అమలుజరపడం కలదని కూడా అయన ప్రకటించారు.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలక్రింద కనిచిన మే ఆఖరువరకు 20 కోట్లరూపాయల వ్యయం చేసినట్లు, ఈ మొత్తంలో ఆహార ధాన్యాలను ఇచ్చిన సబ్సిడీలను చేర్చలేదని అన్నారు.

భూ సంస్కరణలు, పట్టణ ఆస్తుల పరిమితి విధింపు చట్టంలో గైకొన్న తర్యలను వివరిస్తూ భూములు లేనివారికి 1969 నవంబరు ఒకటవ తేదీనుంచి 1972 మార్చి 31 వరకు 12 లక్షల 39 వేల ఎకరాలు పంచిపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

భూములు పంపిణీ కార్యక్రమంలో బలహీనవర్గాలకు కలిగిన ప్రయోజనాలను తెలుసుకొనే నిమిత్తం ప్రభుత్వం సమీక్షకు తలపెట్టిందని అన్నారు.

ఉత్సాహ భరితమైన సన్నివేశం

సిమ్లా, జులై 3—చరిత్రాత్మకమైన ఇండో-పాకిస్తాన్ శాంతి ఒప్పందంపై గత రాత్రి సిమ్లా తపాల్ తరవ్ ప్రధాన హోటల్ వద్దగా 12.40 నిమిషాలకు సంతకాలు జరిగాయి.

ఈ సమావేశం జర్నలిస్టులకు ఉల్లాసకరమైన అశ్చర్యాన్ని కలిగించింది, జర్నలిస్టులు బసచేస్తున్న గ్రాండ్ హోటలులో వాతావరణం ఒక్కసారి అత్యంత ఉత్సాహభరితంగా మారింది.

విలేకరులు రాత్రి 11.45 గంటలకే హోటల్ చేరుకుని ఒప్పందంపై సంతకాలు జరిగేవరకు ప్రశాంతంగా వేచి వున్నారు.

మనిషిన్నిండిన హాలులో పోలీసీట్ల కుర్చీలు చేసి, ఒక టేబిల్ అమర్చి, ఒక ప్రక్కన రెండు కుర్చీలు వేశారు.

ఒకవైపు గోడకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చిత్రపటం వున్నది. టేబిల్ మీద పూలకుండీ అమర్చారు.

కొంతమంది విలేకరులు టేబిల్‌మీదనే కూర్చున్నారు. మరికొందరు అన్నటి కన్నులు తెచ్చివేసిన కుర్చీలపై కూర్చున్నారు.

కరతాళ ధ్వనులు వినిపించింది. కొంత సేపు అవిశ్రాంతమైన ప్రశంసతో నెలకొన్నది.

భుట్టో చెప్పినట్టు 'అంతిమ అంకం' ఒప్పందం కుదిరడానికి గత అయిదు రోజులుగా అవిరళ కృషి చేసిన అధికారులకు సంతోషం కలిగింది.

పాకిస్తాన్, ఇండియా సభ్యులు తెల్పారు. టేబుల్ మీద బ్లాటింగ్ కాగితం, నెలంతి పెన్నులు ఏర్పాటుచేశారు.

భుట్టో ప్రక్కన పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి అజీజ్ అహ్మద్, ప్రధాని శ్రీమతి గాంధి ప్రక్కన అమె ప్రధానకార్యదర్శి హక్సర్ ఆసీనులైనారు.

సమావేశ సభ్యులు రంగు దారాలతో పలు రంగుల కోటు ధరించిన భుట్టో, సమావు రంగు దారాల చీర ధరించిన ఇందిరా గాంధి హుందాగా మెట్లు దిగి వచ్చారు.

ఉభయ దేశాల ఉన్నతాధికారులు సంతకాల ఉత్సవాన్ని తిలకిస్తూ వెనుక నిలుచున్నారు.

పాకిస్తాన్ రాజకీయ వ్యవహారాల మంత్రి గులాం ముస్తఫా జతోయ్ భుట్టో వెనుక నిలుచున్నారు.

భారత మంత్రులు శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, వై. బి. చవాన్, స్వర్ణసింగ్ కూడా జతోయితో కలిసి నిలిచారు. శ్రీ చవాన్ తరువాత శ్రీమతి గాంధి కూర్చున్నవైపు వెళ్ళారు.

భుట్టో, శ్రీమతి ఇందిరాగాంధి ఉత్సాహంగా వున్నారు.

ఉభయ నాయకులు రాగానే విలేకరులు జర్నలిస్టులు హర్షధ్వానాలు చేశారు.

ఉభయ నాయకులు ఒప్పందం కాగితాలతో ప్రతిపేజీపై సంతకంచేసి పత్రాలు పరస్పరం అందజేసుకున్నారు.

సంతకాలు పూర్తికాగానే భుట్టో శ్రీమతి గాంధి కరదాలనం చేశారు.

భుట్టో శ్రీమతి గాంధితో పోర్టికో వరకు వెళ్ళి వీడ్కోలు చెప్పారు.

మెట్లు ఎక్కుతూ ఒప్పందంపట్ల తాను సంతృప్తి చెందినట్టు భుట్టో చెప్పారు.

1972 జులై 4 మంగళవారం
శ్రీ విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ అష్టమి
అష్టమి: రా॥ 7_52 రేవతి: రా॥ 3_58
వర్జ్యం: సా॥ 4_39 నుంచి 6_09 వరకు

* * *

1972 జులై 5 బుధవారం
శ్రీ విరోధి నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ పక్షము
నవమి సా॥ 5_29 అశ్విని: రా॥ 2_16
వర్జ్యం: రా॥ 10_33 నుంచి 12_02 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

సిమ్లా ఒడంబడిక

ప్రతిష్టంభనతో సిమ్లా శిఖరాగ్రసభ సమాప్తి చెందినట్టు పాక్ ప్రెసిడెంట్ పత్రికా విలేకరులకు స్వయంగా చెప్పినమీదట ఒక ఒడంబడిక కుదరడం సంతోషంతోపాటు ఆశ్చర్యాన్ని కలిగించ నక్కరలేదు.

రెండున్నర దశాబ్దాలుగా— దేశవిభజన జరిగిన మరుక్షణంనుంచి భారత ఉపఖండాన్ని సంక్షోభపరుస్తున్న శత్రుత్వానికి స్వస్తి చెప్పవలసిన సమయం వచ్చింది. ఈ పని జరిగకపోతే, మొత్తం ఉపఖండానికే శాంతిలేదు, ప్రగతిలేదు. భవిష్యత్తులేదు. తన కిష్టమైనా, కష్టమైనా, "ఇండియాపై వెయ్యేళ్ళ యుద్ధం" అని ఒకనాడు ప్రగల్భాలు పలికిన భుట్టో పయితం ఇటీవల ఈ నగ్నసత్యాన్ని గుర్తించక తప్పడంలేదు.

ఈ పరిస్థితిలో సిమా శిఖరాగ్రసభ విజయగానే ప్రతిష్టంభనతో సమాప్తి చెందితే, ఇ డియాకంటె మిన్నగా బహుశా పాకిస్తాన్ నష్టపడి వుండేది. అందువల్లనే చిట్టచివరి క్షణంలో ఒక ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

మన ఉభయదేశాల మధ్యగల వివిధ సమస్యలలో ఒక్కదాన్ని కూడా ఈ ఒడంబడిక పరిష్కరించడం లేదనుకోండి. అయినా, ఇది ఆహ్వానించదగు ఒడంబడిక, హర్షించదగు ఒడంబడిక.

మరొక, లేదా మరికొన్ని శిఖరాగ్ర సభలకు అవకాశాన్ని మిగల్చడమే ఈ ఒడంబడికలోని విశేషంకాదు. అంతకు మించిన రెండు విశేషాలు దీనిలో వున్నాయి.

మన ఉభయదేశాల మధ్యగల సమస్యల పరిష్కారానికై సాయుధబల వినియోగ విసర్జనకు ఈ ఒడంబడిక ద్వారా ఉభయ పక్షాలు అంగీకరించాయి.

మన ఉభయదేశాల మధ్యగల సమస్యల పరిష్కారానికి ఉభయపక్షాల మధ్యనే కృషి జరగాలని, దీనితో మూడవ పక్షానికి ఎటి ప్రమేయం వుండరాదని ఈ ఒడంబడిక నిర్దేశిస్తున్నది.

ఈనాడు కాకపోతే, మరొక నాటికైనా అన్ని సమస్యల సామరస్యపూర్వక పరిష్కారానికి ఈ ఒడంబడిక పునాదిని వేస్తున్నదని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఇది మన ఉపఖండం చరిత్రలోనే నవశకానికి నాందీ వచనాన్ని పలుకుతున్నదని చెప్పడానికైనా సందేహించ నక్కరలేదు

ఉభయ ప్రభుత్వాలు ధ్రువపరచిన తర్వాతగాని సిమ్లా ఒడంబడిక అమలులోకి రాదనుకోండి మన ప్రభుత్వానికి సంబంధించినంత వరకు దాని ధ్రువీకరణ ముమ్మాటికి తథ్యం. ప్రతిపక్షాలు సయితం దాని ధ్రువీకరణకు ఆక్షేపణ తెలపగల అవకాశం బహుశా లేదు.

పోతే, పాక్ ప్రభుత్వమైనా దాని ధ్రువీకరణను విరాకరించబోదనే అనుకోవాలి. తాను కోరినట్లు తమ యుద్ధ ఖైదీలను ప్రెసిడెంట్ భుట్టో సాధించలేకపోయినా, గత డిసెంబరు యుద్ధంలో తాము కోల్పోయిన భూభాగాలనుంచి ఒక్క కాశ్మీర్ రంగాన్ని మినహాయిస్తే, తక్కిన రంగాలలో తాము కోల్పోయిన భాగాలనుంచి, భారత సాయుధ బలాల ఉపసంహరణను ప్రెసిడెంట్ భుట్టో సాధించగలిగారు. కాశ్మీర్ విషయంలో ఇప్పటికి కూడా తనకు "పట్టు" తప్ప "విడుపు" లేదని సిమ్లా చర్చల సందర్భంలో ఆయన రుజువు చేసుకున్నారు. ఈ రెండు కారణాలవల్ల సిమా ఒడంబడికను పాక్ ప్రభుత్వం (బహుశా పాక్ నేషనల్ అసెంబ్లీ కూడా) ధ్రువీకరించవచ్చు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ వైఖరి మారనంతవరకు మన ఉభయదేశాల మధ్య వివాదాలు తెగనిమాట నిజమే అయితే, ఇన్నేళ్ళుగా కాశ్మీర్ విషయమై కలహిస్తూ వచ్చిన పాకిస్తాన్ ఒక్కసారిగా తన ధోరణి మార్చుకొనడం కష్టం. అందుకు కొంత సమయం పడుతుంది.

సిమ్లా ఒడంబడిక పాక్ ప్రెసిడెంట్, ఇండియా ప్రధానుల రాజనీతికేకాక, వారి వాస్తవిక దృష్టికి, వారి కార్యదక్షతకు విజయం, వివాదాల పరిష్కారానికి, శాంతి సామరస్యాల సాధనకు అది మార్గాన్ని ఎంతగానో సుగమం చేసింది.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి

విజయవాడ, జులై 3— ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిబాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి" ప్రారంభించిన నిధికి నేడు కొత్తగా అందిన విరాళాల వివరాలు ఈ దిగువ ప్రచురిస్తున్నాము:

నిన్నటి మొత్తం	80,961.89
శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, సినీ నటుడు, హైదరాబాదు	1,000.00
మెస్సర్స్ పెనుగొండ కామరాజు అండ్ సన్స్, విశాఖపట్నం	250.00
శ్రీ రొయ్యూరు క్రిష్ణమూర్తి, ఏలూరు	60.00
శ్రీశ్రీ సదానందస్వామి, సాంఘిక సేవా అనైక్యత సమితి, పాయకరావుపేట	32.00
దాసు ఈడ్పుగంటి రాధాకృష్ణరావు, పెదమదారి	25.00
పెరిఫోను ఎక్స్ఛేంజి సిబ్బంది, పామర్రు కోట	25.00
హెడ్ పోస్టాఫీసు సిబ్బంది, హనుమకొండ	20.00
శ్రీ సి. రామిరెడ్డి అనుచరులు	15.00
శ్రీ తిణుకు మల్లికార్జునరావు విజయనగరం	11.00
శ్రీ గోపాల కృష్ణ హనుమకొండ	10.00
శ్రీ కొల్లి హనుమంతరావు విజయవాడ	10.00
శ్రీమతి అదిగోపుల కాంతలక్ష్మి విశాఖపట్నం	10.00
శ్రీ పూనాటి పెద్ది సాంబమూర్తి శ్రీకాకుళం వారి ద్వారా	
శ్రీ కె. సూర్యనారాయణ శ్రీకాకుళం	10.00
శ్రీ గొల్లపల్లి వెంకటరావు శ్రీకాకుళం	10.00
శ్రీ విశ్వేశం, రణస్థలం,	5.00
శ్రీ ఎం. జగన్నాథరావు శ్రీకాకుళం	5.00
శ్రీ పి. సిహెచ్. శాస్త్రి రణస్థలం.	5.00
శ్రీ వి. వి రమణ, బాదంగి.	5.00
శ్రీ వి. కె శుక్ల, బాదంగి	5.00
శ్రీ జి సత్యనారాయణమూర్తి, శ్రీకాకుళం.	5.00
శ్రీ డి. రామచంద్రరావు, షేర్ మహమ్మద్ పురం,	5.00
శ్రీ సిహెచ్. మోహనరావు శ్రీకాకుళం	5.00
శ్రీ వెంకటప్పల నాయుడు, పుష్పోత్తపురం	5.00
శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, ఇద్దాపురం	5.00
శ్రీ రావెల్ల క్రిష్ణారావు, ఏజెంటు ఆంధ్రజ్యోతి, గొకినెనల్లి	5.00
నిడ్దాన పబ్లిక్ లైబ్రరీ, గొకినెనల్లి	5.00
శ్రీ ఎస్. రామశేషశాస్త్రి పైర	5.00
శ్రీ జి. వెంకయ్య, హైదరాబాదు	5.00
శ్రీ వి. కృష్ణమూర్తి, హైదరాబాదు	5.00
శ్రీమతి బలివాడ విజయలక్ష్మి, శ్రీకాకుళం	5.00
శ్రీ కొమ్మ. పెద్దపల్లి	5.00
శ్రీమతి జి. లక్ష్మీ వెంకటేశ్వరరావు, మండపేట	5.00
శ్రీ ఎం వెంకయ్య పి. అండ్ టి. డిపార్టుమెంటు విజయవాడ	5.00
శ్రీ కె. మహేంద్రబోసు, పి. అండ్ టి. డిపార్టుమెంటు, విజయవాడ	5.00
శ్రీ పి. జగన్నాథరావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొప్పూరు	5.00
నేటి మొత్తం	82,554.89

ఇండియా పాకిస్తాన్ ఒప్పందంపై బంగ్లా రేడియో మౌనం

న్యూఢిల్లీ, జులై 3— అయిదు రోజుల శిఖరాగ్ర చర్చల అనంతం సిమ్లాలో ఇండియా పాకిస్తాన్ దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం గురించి, బంగ్లాదేశ్ రేడియో నుట్ వ్యాఖ్య లేకుండా వార్త ప్రసారం చేసింది.

బొంబాయిలో సినీ నిర్మాత మహేష్ కౌల్ కాలధర్మం

బొంబాయి, జులై 3— ప్రఖ్యాత హిందీ దర్శకుడు చిత్ర నిర్మాత శ్రీ మహేష్ కౌల్ నిన్న అనుమతిలో మరణించారు.

ఆయన వయస్సు 61 సంవత్సరాలు.

ఆయన కు భార్య కుమారుడు, కుమార్తె వున్నారు.

"శాంతియుత సంపత్రింపుల యుగానికి ఇది నాంది"

ఇండియా, పాకిస్తాన్‌ల ఒప్పందాన్ని ప్రశంసిస్తూ దేశంలోని వివిధ పార్టీల నాయకుల వ్యాఖ్య

అయితే, ఈ ఒడంబడికద్వారా దేశాన్ని తాకట్టు పెట్టినట్టు జన సంఘం నాయకుల విమర్శ

సిమ్లా, జులై 3—

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సిమ్లాలో కుదిరిన శాంతిఒప్పందం పట్ల ప్రతిపక్షంకు చెందిన వివిధ నాయకులు హర్షం ప్రకటించగా, జనసంఘ్ పార్టీ నాయకులు విమర్శించారు.

ఇటువంటి విద్యుద్ధ్వంసాన్ని సాధించడంలో విజయం సాధించిన శ్రీమతి గాంధి భుట్టోను అభినందించవలసి వున్నదని స్వతంత్ర పార్టీ మాజీనాయకుడు ఆచార్య రంగా అన్నారు.

చివరిక్షణంలో చారిత్రక తీర్మానాన్ని ఇండియా-పాకిస్తాన్ వివాదం పరిష్కారానికి శాంతియుత సంప్రతింపుల శకాన్ని ఆరంభించిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అయన అభినందించారు.

ఒప్పందాన్ని పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ ఆమోదించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఉభయ దేశాలమధ్య వివాదాలను పరిష్కరించుకొనడానికి మూడవదేశం జోక్యం లేకుండా ముఖాముఖి చర్చలద్వారా పరిష్కారం అన్వేషించిన ప్రధానిని ఆయన మెచ్చుకున్నారు.

సురేంద్ర మోహన్

ఇండియా, పాకిస్తాన్ మధ్య వివాదాలను ద్విపక్షస్థాయిలో శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న విధ్యుక్తంవల్ల బోషట పార్టి నాయకుడు శ్రీ సురేంద్రమోహన్ హర్షం వెలిబుచ్చారు.

అయితే భుట్టో బంగ్లాదేశ్‌ను గుర్తించే వరకు శాశ్వత శాంతి సాధ్యంకాదని ఆయన అన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి ఆశాభావం

ఇండియా, పాకిస్తాన్ మధ్య కుదిరిన ఒప్పందం, ముందు ముందు ఇతర సమస్యల పరిష్కారానికి శాశ్వత శాంతిసాధనకు తొడ్పడగలదన్న ఆశాభావాన్ని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బరకతుల్లా వ్యక్తంచేశారు.

ఈ సందర్భంలో మనకందరికి ఎంతో సంతోషంగా వున్నది. అని ఆయన రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు.

"దేశాన్ని తాకట్టు పెట్టడమే"

సిమా ఒప్పందం దేశాన్ని తాకట్టు పెట్టడమేనని జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి భారత ప్రజలను, పాయుత దళాలను "పూర్తిగా మోసం" చేశారని ఆయన అన్నారు.

"మా భయం నిజమయింది భుట్టో జేలు నుంచి విడుదలకాగానే శ్రీమతి గాంధిని బెదిరించాడు. తనకు ఇష్టమైన ఒప్పందం చేసుకొన్నాడు. అని ఆయనన్నారు.

దేశ ఈ "నల ఒప్పందా"నికి వ్యతిరేకంగా ఆందోళన చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఒప్పందం గురించి సమీక్షించే కమిటి సమావేశాన్ని జులై 16, 17 తేదీలలో ఎర్పాటు చేస్తున్నారు.

ఒప్పందం చేసుకొనడంలో పెక్కు అంశాలను వదలివేశారని ఆయన అన్నారు.

ఈ ఒప్పందంవల్ల పాకిస్తాన్ ఆక్రమణలో 70800 కి॥మీ॥ల భారత భూభాగం వుండుంది ఇండియా మాత్రం 81200 కి॥మీ॥ల పాకిస్తాన్ భూభాగాన్ని వదలివేస్తుందని ఆయన అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌లోని సామాన్యులు ఈ ఒప్పందంవల్ల హర్షిస్తారని కేంద్ర మంత్రి ముస్లింలీగ్ నాయకుడు శ్రీ మహమ్మద్ కోయా వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం వ్యాఖ్య

సిమ్లా ఒప్పందం ఉపఖండంలో సుస్థిర శాంతికి నాంది కాగలదని బంగ్లాదేశ్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

వివరాలు పరిశీలించేవరకు పూర్తిగా వ్యాఖ్యానించలేమని ఆయన రాకావిమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

మరింత విజయానికి సుస్థిర శాంతి సాధనకు ఈ విజయం దోహదంచేయగలదని ఆయన చెప్పారు.

శిఖరాగ్ర సభల సరితం పరిమితమైనవి మాత్రమే అయినప్పటికి కామ్ హృదయం చెందుకున్నామని కమ్యూనిస్టు పార్టి పశ్చిమ బెంగాల్ కార్యదర్శి వ్యాఖ్యానించారు.

"ఇకముందు భవిష్యత్తులో ప్రధాని సమస్యల పరిష్కారం కొనగలవని ఆశిస్తున్నాము" అని ఆయన అన్నారు.

రెండవ తాష్కెంట్ ఒప్పందం

ఈ ఒప్పందం రెండవ తాష్కెంట్ ఒప్పందం మాత్రమేనని జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి భారత ప్రజలను, పాయుత దళాలను "పూర్తిగా మోసం" చేశారని ఆయన అన్నారు.

"మా భయం నిజమయింది భుట్టో జేలు నుంచి విడుదలకాగానే శ్రీమతి గాంధిని బెదిరించాడు. తనకు ఇష్టమైన ఒప్పందం చేసుకొన్నాడు. అని ఆయనన్నారు.

ఇండియా సాధించిన ప్రధాన విజయం

శాంతియుతంగా సమస్యల పరిష్కారానికి పాకిస్తాన్ సమ్మతిపట్ల అభిజ్ఞవర్గాల వ్యాఖ్య

సిమ్లా, జులై 3—

ఉభయ దేశాల మధ్య సమస్యలను శాంతియుత, ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకొనడానికి, బలప్రయోగ విసర్జనకు పాకిస్తాన్ అంగీకరించడమే, దానితో ప్రస్తుతం కుదిరిన ఒప్పందం ద్వారా ఇండియా సాధించిన ప్రధాన విజయమని ఇక్కడ అభిజ్ఞవర్గాలు వ్యాఖ్యానించాయి.

శాంతి సందిలో చెప్పడానికి ఇండియా ప్రయత్నిస్తూ వచ్చిన రెండు మౌలికమైన సూత్రాలు అటు దేశాలు బలప్రయోగం విసర్జించడం, ఉభయ దేశాల సమస్యలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకొనడం.

ఈ రెండవ ప్రతిపాదనకు పాకిస్తాన్ అంత తేలికగా అంగీకరించలేదని, అసలు సమస్యల సమస్యపై సిమ్లాకి వెళ్ళాలన్న మాటకు పాకిస్తానీ ప్రతినిధివర్గం వైముఖ్యం ప్రదర్శించినదని, ప్రత్యామ్నాయంగా మూడవశక్తి మధ్యవర్తిత్వాన్ని కోరినవని ఈ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వైఖరిని విసర్జించవలసిందిగా ఇండియా తుదకు పాకిస్తాన్‌ను ఒప్పించగలిగిందని వీరు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇండియాపై పరోక్షంగా మూడుసార్లు పాకిస్తాన్ సాగించిన దురాక్రమణ తర్వాత సమితిద్వారా, అగ్రరాజ్యాలద్వారా, లేదా మరొక తటస్థ దేశాల ద్వారా, "పెంటో" రక్షణ సంధిద్వారా ఇండియాపై ఒత్తిడి తేవడానికి చేసిన ప్రయత్నాలు, అలాగే అమెరికా ద్వారానో లేదా చైనా ద్వారానో వత్తిడి తేవడానికి చేసిన ప్రయత్నాలు ఉభయ దేశాల మధ్య అనిర్వాణానికి మూలమని వారు అంటున్నారు.

ఈ కారణం వల్లనే, ఉద్రిక్తతకు కారణమైన ఈ రెండు అంశాలు తొలగించబడ్డాయని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

పాకిస్తాన్ ఎప్పుడూ విద్యుద్ధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ వచ్చింది. అయితే స్థూలంగా ఇండియా ప్రతిపాదన అంగీకరించింది. సమస్యల పరిష్కారానికి బలప్రయోగానికి దిగబోమని పాకిస్తాన్ అంగీకరించడమేగాక, భారతదేశ జాతీయ సమైక్యతను, ప్రాదేశిక సమగ్రతను గౌరవించడానికికూడా అంగీకరించింది.

"సేనల ఉపసంహరణలో పాకిస్తాన్‌కు విజయం

సేనల ఉపసంహరణకు సంబంధించి, పాకిస్తాన్ లాభించినదని చెప్పవచ్చు. ఇండియా ఆధీనంలో వున్న వేలాది చదరపు మైళ్ళ భూభాగం మంచి ఇప్పుడు ఇండియా సేనలు ఖాళీచేయవలసివుంటుంది.

అయితే 1971 డిసెంబర్ 17 నాటికి ఉన్న యాథాతథస్థితి ఇండియా కాపాడుకోగలుగుతుంది.

కాశ్మీర్ పరిధ్దునుంచి ఇండియాసేనలు వైదొలగాలని పాకిస్తాన్ ఒత్తిడి తెచ్చింది. కాని ఇండియా అంగీకరించలేదని అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నాయి.

23 ఏండ్లనాటి భారత నాయకుల కల

ప్రధాన సమస్యల పరిష్కారానికి బలప్రయోగవద్దంటుల విడనాడాలని ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించిన సిమా సంధి, 23 ఏండ్లనాడు భారతదేశం తన్నుకలను పాక్షికంగా నెరవేర్చినట్టు అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

ఉభయదేశాలు విద్యుద్ధ సంధి జరుపుకున్నాయి. ఉభయుల వివాదాలను అంగీకృత శాంతియుత మార్గాలద్వారా, మధ్యవర్తిత్వం ద్వారా లేదా సర్వింద మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరించుకొనగలమని ప్రకటించాలని 1949 డిసెంబరులో నాటి ప్రధాని సర్దార్ పటేల్ మొదటిసారిగా నాటి పాకిస్తానీ ప్రధాని లియాఖత్ అలీఖాన్‌కు సూచించాడు.

తూర్పు పాకిస్తాన్‌లో మత కలోరాలవల్ల ఉద్రిక్తత ఏర్పడి, ఇండియాలో వాటి పరిణామాలు కానవస్తున్న సమయంలో నెహ్రూ పై సూచన చేశారు.

అనాడు ఇండియానుంచి పాకిస్తాన్‌కు, పాకిస్తాన్ నుంచి ఇండియాకు శరణార్థుల యాత్ర ప్రారంభమైంది, ఇక రెండు దేశాలు యుద్ధానికి దిగబోతున్నట్లు వదంతులు వ్యాపించాయి

అప్పుడు సర్దార్ నెహ్రూ ఈసమస్యపై, మరొక సమస్యపైగాని యుద్ధానికి దిగాలన్న కాంక్ష ఇండియాకులేదని పాకిస్తాన్‌కు హామీ ఇచ్చారు.

కాగా, కాశ్మీర్ సమస్యను బలప్రయోగం ద్వారా పరిష్కరించుకోవాలని ఆశించిన పాకిస్తాన్ నెహ్రూ సూచనను తిరస్కరించింది.

లియాఖత్ అలీఖాన్ హత్యకు గురయ్యారు. ప్రకటనల ద్వారా గాక ప్రధాని వివాదాలకు స్పష్టమైన పరిష్కార మార్గం కనుగొనడం ద్వారా మాత్రమే ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య శాంతి సమస్యం."

1951 నవంబర్ నాడుగున నెహ్రూ తిరిగి ఉద్యుద్ధ్వంసి ప్రతిపాదనచేశారు.

ఈ సంధి సమస్యపై ఉభయదేశాల ప్రధానుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయని 1956 ఆగస్టు 14 నాటి సభలో నాటి హోం మంత్రి కార్య దర్శి శ్రీ హాదర్ అలీఖాన్ చెప్పారు.

విద్యుద్ధ్వంసి నూతనను దాదాపేస్తూ, మరొక పాకిస్తానీ ప్రధాని మహ్మద్ అలీ 1953 ఎప్రిల్‌లో ఇండియా—పాకిస్తాన్‌లకు ఉమ్మడి రక్షణ వ్యవస్థ ఏర్పరచాలని సూచించాడు.

1960 జనవరిలో ఇదే సూచనను అమెరికాలో పాకిస్తాన్ రాయబారి పునరుద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌ను ఇండియా ఒప్పించి, ఇండియాకు శరణార్థుల యాత్ర ప్రారంభమైంది, ఇక రెండు దేశాలు యుద్ధానికి దిగబోతున్నట్లు వదంతులు వ్యాపించాయి

అప్పుడు

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. ప్రకటన

హైదరాబాద్, జులై 3—

ఎక్కువ చేయలేకపోయినా కనీసం హరిజనులకు కలిగించే సౌకర్యాలు వారికి అందజేస్తున్న సహాయం మేరకు అయినా మత్స్య పారిశ్రామికులకు సహాయ సహకారాలు అందజేసి వారి జీవన విధానాన్ని మెరుగుపరచి మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ఇక్కడ ప్రకటించారు.

మత్స్యపారిశ్రామికులనుంచి ప్రభుత్వానికి ఆదాయం లేకున్నా దుర్బలవర్గాలకు చెందినవారికి సహాయం చేయడం ఎంతో అవసరమని, వారిద్వారా, వారు నివసిస్తున్న పరిశ్రమద్వారా ఆదాయం పెరిగి ఎప్పుడో వస్తుంది అని మంత్రి అన్నారు.

వారి అభివృద్ధిని వారి పరిశ్రమాభివృద్ధిని కూడ మనం సమానమార్గంగా చేపట్టాలని జాబ్లి హౌజులో జరిగిన మత్స్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ అన్నారు.

సదస్సుకు మత్స్య పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ మందలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

మత్స్య పరిశ్రమాభివృద్ధికి మన ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకన్నా చాలా తక్కువ మొత్తం కేటాయించిందని అంతకుముందు వ్యక్తులు వెల్లడించిన అభిప్రాయాలు ప్రస్తావించి, అదే ఎందుకు అనుకోవాలి, మనం నాగార్జున సాగర్‌కు 150 కోట్ల రూపాయల మొత్తాన్ని పెట్టాం. ఈ రాష్ట్రం ఇంత దనం నీటిపారుదల ప్రాజెక్టులపై ఖర్చుపెట్టిందని చెప్పండి, అని ఆయన ప్రసంగించారు.

అయితే దీనివల్ల లాభం పొందలేకపోయాం. డిజ్యాయర్లో నిన్నటిన్నా కాలువలు లేకపోవడం వల్ల, భూమి అభివృద్ధి కాకపోవడంవల్ల మనం పొందవలసిన ప్రయోజనం పొందలేకపోతున్నాము"

ఈ విషయాలు నాకు ఇప్పుడు ఫైళ్లలో తెలుస్తున్నాయని ఏమైనా అదలాబాదు పేరే కథ. దానిని వదలండి' అని ఆయన అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ మందలి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ, మత్స్య పారిశ్రామికుల దయనీయ జీవితాన్ని గురించి వివరించారు.

ప్రొద్దు సమయం ఎళ్లలోపుంటూ మంచి వీడు కావాలంటే వెంటనే రెండు రూపాయలు ఇచ్చి కొనుక్కోవలసి వస్తున్నదని, వాడువుండే ప్రాంతాల దరిదాపులలో ఒక ఓవర్ టాంక్‌ను నిర్మిస్తే ఈ ఇబ్బంది తొలగిపోతుందని ఆయన అన్నారు.

కేవలం వ్యవసాయంపైకాని, పరిశ్రమలపైకాని, లేక ఇతర రంగంపైకాని, అందరు ఆధారపడేందుకు వీలులేదని, అందువల్ల మత్స్య పరిశ్రమవంటి వాటికి ప్రాధాన్యతను ఇచ్చి అరిగంగంలో వున్న దుర్బల వర్గాలవారికి తగిన కనీస సౌకర్యాలు సమకూరిస్తే లక్షల మందికి ప్రయోజనం చేకూరగలదని మంత్రి శ్రీఎం.వి. కృష్ణారావు అన్నారు.

సహాయం చేయవలసిన విధానాల గురించి రెండు మూడు ఉదాహరణలను పేర్కొంటూ యాంత్రిక నౌకలు వున్నచోట మెకానిక్ కూడా వుండాలని లేకుంటే ఎదో ఒక సీజనులో దిన్నలోపం నౌకలో ఏర్పడితే అది బాగు అయ్యేవరకు బదాలు నెలలు మూలపడేసి వుంటవలసి వస్తుంది అని ఆయన అన్నారు.

అలాగే తుఫాను వచ్చినప్పుడు ఆప్రాంతంలో వుండే జాలర్లు తీవ్రమైన నష్టానికి గురిఅయి తలదాచుకునేందుకు చోటు లేకుండా ఇబ్బంది పడుతున్నారని, ఏ పేదలోనైనాకాని కొన్ని వసతులు కల్పించి నిరాశ్రయ పరిస్థితి ఎర్పడినప్పుడు వాటిలో కొంచెం తలదాచుకోగలరని శ్రీ కృష్ణారావు అన్నారు.

తమ ప్రాంతానికి దరిదాపునవున్న గ్రామాలకు కనీసం నడకకు వీలైనదారులైనా నిర్మించడం ఎంతో అవసరమని కూడా ఆయన అన్నారు.

తొలుత మత్స్య పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ప్రకాశరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

భారతీయ నాట్యసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ వి. ఆర్. కృష్ణ విశేషక వదివారు.

ధ్వన్యనుకరణ ప్రవీణులు శ్రీ వేరెళ్ళ వేణుమాధవ్‌ను శాసనసభలో సభ్యులుగా రాష్ట్ర గవర్నర్ నియమితులైనందుకు కళాకారుల తరపున అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి ఆయనను పూలమాలతో సత్కరించారు.

మద్రాసులోని కూచిపూడి నాట్య అకాడమీవారు పారిజాతాపహరణం నృత్యనాటికను ప్రదర్శించారు.

సదస్సులో పాల్గొనడానికి దేశం నలుమూలలనుంచి సుమారు వందమంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం లెక్కలను పరిశీలించాలని గ్రాంట్లు విడుదల చేయాలని కోరుతూ సుమారు 31 నాటక సంఘాల తరపున ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం అంద చేయడం జరిగింది.

నల్గొండ బ్యాడీలు దరిందు శ్రీ ఎకా సత్యనారాయణ, శ్రీ కాశీశ్వరరావుల నాయకత్వాన రవీంద్ర భారతి వెలువల విరసన ప్రదర్శనలు జరిగాయి.

నాట్యసంఘం కార్యవర్గాన్ని వెంటనే తొలగించాలని వారు నినాదాలు చేశారు.

విరసన ప్రదర్శన ప్రశాంతంగా కొనసాగింది.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం తీరుతెన్నులను విమర్శిస్తూ కరపత్రాలు పంచిపెట్టడం జరిగింది.



సిమ్లాలోని "రిట్రీట్" భవనంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పాకిస్తాన్ పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠి జరుపుతున్న దృశ్యం

"నాటక కళను ప్రజలే పోషించాలి"

రంగస్థల నటుల సదస్సును ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 2— నాటక కళను ప్రజలే పోషించాలని, ఇతర కళలు పోటీపడుతున్న రంగస్థల కళలలో రక్షిస్తున్నారు వాటికి ఉజ్జ్వల భవిష్యత్తు వుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన 20 వ అఖిల భారత నాటకరంగస్థల నటుల సదస్సును ప్రారంభిస్తూ అన్నారు. భారతీయ నాట్యసంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సదస్సుకు భారతీయ నాట్యసంఘం అధ్యక్షుడు శ్రీ ఇక్బాల్ మహ్మద్‌ఖాన్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా కమలాదేవి చట్టోపాధ్యాయ అవార్డుపు ప్రసిద్ధ నాటక రచయిత శ్రీ గిరీశ్ కర్నాడ్‌కు ముఖ్యమంత్రి అందజేశారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ కాట్రం శ్రీరామమూర్తి సభికులకు స్వాగతం చెప్పారు.

భారతీయ నాట్యసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ వి. ఆర్. కృష్ణ విశేషక వదివారు.

ధ్వన్యనుకరణ ప్రవీణులు శ్రీ వేరెళ్ళ వేణుమాధవ్‌ను శాసనసభలో సభ్యులుగా రాష్ట్ర గవర్నర్ నియమితులైనందుకు కళాకారుల తరపున అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి ఆయనను పూలమాలతో సత్కరించారు.

మద్రాసులోని కూచిపూడి నాట్య అకాడమీవారు పారిజాతాపహరణం నృత్యనాటికను ప్రదర్శించారు.

సదస్సులో పాల్గొనడానికి దేశం నలుమూలలనుంచి సుమారు వందమంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం లెక్కలను పరిశీలించాలని గ్రాంట్లు విడుదల చేయాలని కోరుతూ సుమారు 31 నాటక సంఘాల తరపున ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం అంద చేయడం జరిగింది.

నల్గొండ బ్యాడీలు దరిందు శ్రీ ఎకా సత్యనారాయణ, శ్రీ కాశీశ్వరరావుల నాయకత్వాన రవీంద్ర భారతి వెలువల విరసన ప్రదర్శనలు జరిగాయి.

నాట్యసంఘం కార్యవర్గాన్ని వెంటనే తొలగించాలని వారు నినాదాలు చేశారు.

విరసన ప్రదర్శన ప్రశాంతంగా కొనసాగింది.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం తీరుతెన్నులను విమర్శిస్తూ కరపత్రాలు పంచిపెట్టడం జరిగింది.

కాన్సిల్‌లో ఛలోక్తులు

హైదరాబాద్, జులై 3— శ్రీ ఎన్. టి. పి. వి. కూర్మాచార్యులు: మంత్రులు మాట్లాడుతూ సమాధానం చెబుతున్నారో, ప్రశ్నే బోధపడదు కూడ. మన రాష్ట్ర ప్రభుత్వానికి అలాంటి సమాధానాలే చెబుతున్నారు.

గౌతుంబ్బన్న: చిన్న ఇంజనీర్లు, పెద్ద ఇంజనీర్లు కడుపుకున్న కడుపులకు తేడా ఎంతుంటుందండీ?

శ్రీ లత్పన్న: కంట్రాక్టర్ పేరు చెప్పండి. స్వీకరించడానికి నేనికి వస్తుంది.

శ్రీ లత్పన్న: మనలో ఏడు లక్షలు పోతాయి, రాళ్ళలో ఎంతపోతాయండీ?

శ్రీ లత్పన్న: మంత్రి విదారణకు సహకారానికి ఒక కమిటీని వేస్తారా?

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి: కిరోసిన్ కొరతవల్ల మా కుటుంబమంతా హోటల్‌లో తిండితింటున్నాం.

శ్రీ లత్పన్న: అబద్ధాన్ని అతిగా దూపాలని ఒక ప్రణాళికాబద్ధంగా చెప్పడమే బట్టెట్టు.

శ్రీ లత్పన్న: ఇది గరీబీ హఠావో? పేదరికం బడాటీ.

అసెంబ్లీలో ఛలోక్తులు

ముఖ్యమంత్రి: ఓంకార్‌గారు ఇంత అనుమానం మనిషి అని అనుకోలేదు.

ముఖ్యమంత్రి: నమ్మితే నేకదా ప్రమాదం నడుస్తుంది.

అమృత్‌సర్‌వద్ద బస్సు-ట్రక్కు డీ

27 మంది మృతి

అమృత్‌సర్, జులై 3— అమృతసర్ సమీపంలో నేడు బస్సు, ట్రక్ డీకొన్న ప్రమాదంలో 27 మంది మరణించారు, మరొక 31 మంది గాయపడ్డారు.

పిరోజ్‌పూర్ నుంచి ఒక ట్రక్కులో పెండ్లివారు తన్‌తరన్ .. పైకి వస్తున్నారని అమృతసర్ జిల్లాలోని తరకతరన్ తాలూకా, వాలక్ గ్రామం సమీపిస్తున్నప్పుడు, అది ఒక ప్రయాణీకుల బస్సుతో డీకొన్నదని పోలీసులు తెలిపారు.

ట్రక్కు, బస్సు రెండూ నుజ్జునుజ్జు మరణించారు. గాయపడినవారిని అమృత్‌సర్ అసుపత్రికి చేర్చారు.

ఈ దుర్ఘటనపట్ల పంజాబ్ ముఖ్యమంత్రి విచారం ప్రకటించారు.

బస్సు ప్రమాదంలో ముగ్గురి మృతి

పశ్చిమ బెంగాల్‌లోని తాల్డాంగావద్ద దుర్ఘటన

కలకత్తా, జులై 2— హుగ్లీ జిల్లాలోని తాల్డాంగా వద్ద నేటి ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో బస్సు రోడ్డు ప్రక్కనవున్న గోతిలో పడిపోగా ముగ్గురు వ్యక్తులు మరణించారు.

18 మందికి గాయాలు తగిలాయి. వారిలో ఏడుగురి పరిస్థితి తీవ్రంగా వుందని పోలీసులు తెలియజేశారు. గాయాలు తగిలిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

ఆర్.టి.సి. బస్సు, లారీ డీకొన్న ప్రమాదంలో 30 మందికి గాయాలు

ఆలంపూర్ వద్ద

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జులై 3— నిన్న కర్నూలు నుంచి గద్వాలకు వెడుతున్న ఒక ఆర్. టి. సి. బస్సు మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ వద్ద లారీని డీకొన్న ప్రమాదంలో బస్సు డ్రైవరుతోసహా సుమారు 30 మంది గాయపడ్డారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఇక్కడ జరరి అసుపత్రికి తీసుకువచ్చారు గాయపడ్డవారిలో ఆడుగురిని కర్నూలు జనరల్ అసుపత్రికి ఇంపేవంల్లగా చేర్చారు. బస్సు డ్రైవరు పరిస్థితి ఆందోళనకరంగావున్నట్లు తెలుస్తున్నది. ప్రమాదానికి లోనైన ఆర్. టి. సి. బస్సు, లారీ రెండు మధ్యగా ఒకదానికొకటి ఎదురుగావచ్చినట్టుగా ఈ ప్రమాదం జరిగినట్టు చెప్పబడుతున్నది. ఈ సంఘటన గురించి అలంపూర్ పోలీసులు దర్యాప్తుజరుపుతున్నారు.

సంతలో సమయంలో హాజరైన అనధికారి

సిమ్లా, జులై 3— ఇండియా పాకిస్తాన్ ఒప్పందంపై సంతకాల సమయంలో హాజరైన ఒకే ఒక అనధికార వ్యక్తి స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పీలూమోడి.

భుటో పాతమిత్రుడైన శ్రీ మోడీవారం రోజుంతా క్రితం ఇక్కడకు వచ్చారు. భుటోతో పలుపార్టీ చర్చలు జరిపారు. ఈ చర్చలు ఏది గంటలపాటు జరిగినవి.

తాను వ్యక్తిగా వచ్చానని తమ రాష్ట్ర ప్రభుత్వానికి అంతగా అభిప్రాయం లేనట్టు కనబడుతుందని శ్రీ మోడీ చెప్పారు.

అయితే ఈ ఒప్పందంలో తన పాత్ర ఏమీ లేదని ఆయన చెప్పారు.

నల్లగొండ జిల్లా టీచర్సు యూనియన్ అధ్యక్షుని ప్రకటన

నల్లగొండ, జులై 3— నల్లగొండజిల్లా టీచర్సు యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి. మనోహరరావు ఫైనాన్సు సెక్రటరీ శ్రీ ఎ. యాదగిరి చేసిన సంయుక్త ప్రకటనలో జులై తొమ్మిదవ తేదీన రాష్ట్రశాసనసభలో జరిగే ఎన్నికలలో యూనియన్ అధికార అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ పి. రామచంద్రారావు అభ్యర్థిత్వాన్ని బలపర్చవలసిందని నల్లగొండ జిల్లాకు చెందిన తెలంగాణా టీచర్సు ఫెడరేషన్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రప్రణాళికకు హెచ్చుగా వనరులకు అవకాశాలు

కౌన్సిల్‌లో బడ్జెట్ చర్చకు జవాబు చెబుతూ ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 3—

ప్రణాళికా సంఘంలో ఒకరిని అరవ ఆర్థిక సంఘంలో సభ్యునిగా నియమించడంవల్ల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల ఆర్థిక అవసరాలు గమనించడానికి ఏర్పాటుచేసే ఉమ్మడి నిధుల విషయంలో రాష్ట్ర-కేంద్ర ప్రణాళికా వనరులను సమన్వయం చేయడానికి అవకాశం కలిగిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడు పేర్కొన్నారు.

శాసనసభలో బడ్జెట్‌పై అడుగోజులు జరుపుతున్న చర్చకు రాష్ట్ర ఆర్థికమంత్రి సమాధానంచెబుతూ సెంట్రల్ పూల్ (కేంద్ర ప్రభుత్వ ఉమ్మడినిధులు) విస్తృతపరచే అవకాశంకూడా వున్నట్టు ఆయన తెలియచేశారు.

కేంద్రంనుంచి తెచ్చిన ఋణాలకు వడ్డీలను ఏ విధంగా చెల్లించాలి అన్న అంశంలో రాష్ట్రం ఆలంబించవలసిన విధానంకు ఉన్నతస్థాయిలో ఆలోచనలు జరుగుతున్నాయని అన్నారు.

ఈ అంశంలో మనకు వున్న మార్గాలను, విధానాలను, ఆలోచనలను ఆలంబించడం జరుగుతుందని ఆర్థిక మంత్రి చెప్పారు.

మన ఆర్థిక భారాన్ని తగ్గించుకునేవిధంగా ఇవి కొనసాగుతాయని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను నిర్దేశించే ఉమ్మడి నిధులనుండి మన ఆర్థిక సహాయం ఏ విధంగా మనకు రావాలన్నది, మారాలని మంత్రి శ్రీ భగవంతరావు పేర్కొన్నారు.

బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెప్పిన తరువాత ఉపాధ్యాయులకు సంబంధించిన అంశాలకు ఆర్థిక మంత్రి చెప్పిన సమాధానాలు సంతృప్తికలిగించలేదని పేర్కొంటూ శ్రీయుతులు ఎస్. టి. పి. వి, కూర్మాచార్యులు నాయకత్వంలో కె. కోటేశ్వరరావు, పి. భుజంగరావు సభనుండి వాకౌట్ చేశారు.

వాణిజ్యపన్నులు, ఎక్సైజ్ పన్నులు సమూలంచేయడానికి సంబంధించిన అంశాలను చర్చించుటకు మంత్రివర్గం ఉపసంఘం ఒకటి ఏర్పాటు చేయబడినట్లు ఆర్థికమంత్రి శ్రీ భగవంతరావు తెలిపారు.

తన బడ్జెట్ ప్రతిపాదనలు ఉద్యోగి పెంచేవిధంగా నిరుద్యోగసమస్య తగ్గించే విధంగా రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలనకు కేంద్రం ప్రత్యేక సహకారంతో ఈ సంవత్సరం 2.13 కోటు గ్రాంటుగా ఇస్తామన్నారు. అంటే మొత్తాన్ని రాష్ట్రం కలిసి ఈ సహకారాను రూపొందించవలసి ఉంటుందని ఆర్థిక మంత్రి చెప్పారు.

చైనా పట్టణంలో సిరిమావోకి విందు

టోక్యో, జులై 4— తూర్పు చైనా పట్టణమైన లూటాలో శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారినాయకే గౌరవార్థం విందు ఏర్పాటుచేశారు.

విందు స్నేహవాతావరణంలో జరిగినట్టు సవచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

వరంగల్లులో కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

వరంగల్లులోని పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందిన పిదప, కాకతీయ విశ్వవిద్యాలయం పేరుతో అక్కడ ఒక కొత్త విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం కష్టంకాదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి, నరసింహారావు నేడు శాసనసభలో చెప్పారు

శ్రీ ఎం. ఓంకార్ ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానానికి జవాబుచెబుతూ ముఖ్యమంత్రి వరంగల్లు ఒక కొత్త విశ్వవిద్యాలయం ఏర్పాటు విషయం సందేహాలకు కావుంచినవసరంలేదని పేర్కొన్నారు.

"అయితే విశ్వవిద్యాలయం ఏర్పాటుకు యూనివర్సిటీ గ్రాంటకమిషన్ అంగీకరించవలసివుంటుంది, అవసరమైన కిడుబడు రాష్ట్ర ప్రభుత్వం కనుగొనవలసివుంటుంది. అయితే ఈలోగా అక్కడవున్న పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని పూర్తిగా అభివృద్ధి చేయడం జరగాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ పి. సన్యాసిరావు ప్రతిపాదించిన మరో సావధాన తీర్మానానికి జవాబుచెబుతూ శ్రీ పి. వి. నరసింహారావు, రెండవప్రపంచ యుద్ధకాలంలో కరువుపరిస్థితి సమీపంలో 700 గ్రామీణుల దూముకులను స్వాధీనం చేసుకున్నారని, అయితే వీరిలో చాలామందికి పునరావాసం కల్పించలేదని అదికూడా త్వరలోనే పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ ఎం. ఓంకార్ ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానానికి కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సమాధానం చెబుతూ, వరంగల్లులోని అకాంకాహి మిలులో కార్మికసమస్యల మర్యాదను అంతరాయపరిచాయి వివరించారు.

ఈ విషయం ప్రస్తుతం ముస్సిస్ పెటిస్ట్రేట్ ఎదుటవున్నదని. కోర్టు తమ తీర్పు ఇచ్చేంతవరకు ప్రభుత్వం ఈ విషయంలో ఏమీ చేయలేదని శ్రీ అంజయ్య చెప్పారు.

దుర్భిక్ష నివారణ నిధుల దుబారా

అసెంబ్లీలో శ్రీ కోటయ్య విమర్శ

హైదరాబాద్, జులై 3— కరువు సమయంలో కేటాయించిన సొమ్ములో అధికభాగం కరువు నివారణ పనులకు వినియోగించకుండా కాంగ్రెసు పక్షపాతులు శ్రీ టి. కోటయ్య నేడు శాసనసభలో వ్యాఖ్యానించారు.

రెవిన్యూ పద్దులపై చర్చలో ప్రసంగిస్తూ ఒక కార్యక్రమం మొదలు పెట్టేటప్పుడు పునరావృతానికి, దాని వేపేందుకు నిధిలేక అప్పులకు, వడ్డీ ఎక్కువగా మంజూరు చేస్తున్నారని ఆరోపించేందుకు, ఆ కార్యక్రమం గురించి వివరించడానికి పాతిన చక్కనకు దాని డబ్బు ఇచ్చి అప్పులు తీసుకున్నదని శ్రీ కోటయ్య అన్నారు.

బెనజీర్‌కు చీరల బహూకరణ

సిమ్లా, జులై 3— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పాకిస్తాన్ ప్రెసిడెంట్ జెడ్. ఎ. భుటో కుమార్తె బెనజీర్‌కు రెండు చీరలు బహూకరించారు.

బెనజీర్‌కి వెంటనిగిలి వున్న వర్ష అని ప్రాకేడ్ కూడా బహుమతిగా ఇచ్చారు.

హిమాచల్ ప్రదేశ్ సమాచార శాఖ డైరెక్టర్ సిమ్లాలో తీసిన ఆమె ఫొటోలు అల్బంను బెనజీర్‌కు అందజేశారు.

కొత్తగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు

ప్రమాణస్వీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 3— రాష్ట్ర శాసనమండలికి గవర్నరు నామినేట్ చేసిన సభ్యులలో శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య మినహా మిగతా సభ్యులు నేడు ప్రమాణస్వీకారం చేశారు.

శ్రీమతి కొండా పార్వతీదేవి, శ్రీయుతులు వానమామలై వరదాచార్యుల, నేరెళ్ళ వేణుమాధవ్‌లు ప్రమాణస్వీకారం చేశారు.

స్థానిక సంస్థలనుంచి ఎన్నికైన కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు ఎస్. వి. జన్నారావు, శేషయ్యరెడ్డి కూడా ప్రమాణస్వీకారం చేశారు.

చిత్తూరుజిల్లా నుంచి శాసనమండలికి ఎన్నికైన శ్రీ పి. గురువారెడ్డి, గత శనివారం పాయంత్రం శాసనమండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ఛాంబర్‌లో ప్రమాణస్వీకారం చేసినట్టు ఉపాధ్యక్షులు శ్రీ సయ్యద్ ముతవిరీసా ప్రకటించారు.

వచ్చే సెప్టెంబర్‌లో మరొక ఇండో-పాక్ శిఖరాగ్ర సభ

న్యూఢిల్లీ, జులై 3— ప్రధాని ఇందిరా గాంధి, ప్రెసిడెంట్ భుటో వచ్చే సెప్టెంబరులో మరొక శిఖరాగ్ర సమావేశం జరపవచ్చు.

ఈ విషయం విదేశీ వ్యవహారాల శాఖ నేడు వెల్లడించింది.

ఉపఖండం చరిత్రలో ముఖ్యమైన విజయం

ఇండో-పాక్ ఒప్పందంపై బి.బి.సి. వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 3—

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదరడం, ఉపఖండం చరిత్రలో అత్యంత ప్రధానమైన విజయం అని బి. బి. సి. వ్యాఖ్యానించింది.

ఈ ఒప్పందం మిక్కిలి విస్మయకరమైన రీతి జరిగిందని విమర్శించి తమ విశ్లేషణని ఉదహరిస్తూ రేడియో పేర్కొన్నది.

శ్రీమతి గాంధి, పాక్ ప్రెసిడెంట్ భుట్టోలు వ్యక్తిగతమైన సామరస్యం సాధించడం మరింత ప్రధానమైన అంశమని బి. బి. సి. వివరించింది

"అద్భుతమైన నాంది"

శిఖరాగ్రసభ ఒప్పందంపై వివిధ నాయకుల హర్షం

బొంబాయి, జులై 3— భారత, పాకిస్తాన్ శిఖరాగ్రసభ ఒప్పందాన్ని "అద్భుతమైన నాంది"గా స్వాతంత్ర్యపార్టీ కార్యదర్శి శ్రీ మదుమేహతా వర్ణించారు.

పరస్పర విశ్వాసంతో పని చేయడం మిత్రభావముం సహాయంతో యుద్ధానికి దిగడం అన్న రెండు అంశాలలో మొదటిదానికి ప్రాధాన్యమిచ్చినందుకు ఆయన సంతృప్తి వ్యక్తపరిచారు.

చివరికి వివేకమే గెలిచింది, అని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ దండావతే హర్షం

సిమ్లా ఒప్పందంపట్ల సోషలిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే హర్షం వెలిబుచ్చారు.

అయితే బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్‌గుర్తించే వరకు శాశ్వత పరిష్కారం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

ఉపఖండంలో శాశ్వత శాంతి నెలకొనడానికి ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ కలసి సమష్టి కృషిజరపాలని ఆయన అన్నారు.

శ్రీ జైల్‌సింగ్

శిఖరాగ్ర సభ విజయప్రదంగా ముగిసిందని పరిహాదు రాష్ట్రం వంజాబు ముఖ్యమంత్రి శ్రీ గ్యాని జైల్‌సింగ్ వ్యాఖ్యానించారు

ఉభయ ప్రభుత్వాల హేతుబద్ధమైన ధోరణివల్ల ప్రధానసమస్యలు కొన్ని శాంతి పరిష్కారం అయినవని ఆయన అన్నారు.

నేడు జరిగినదాని ముందు ముందు ఉభయదేశాలమధ్య అన్ని సమస్యల పరిష్కారానికి దారితీయగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ ఎస్. ఎమ్. జోషి

ఇండియా-పాకిస్తాన్ మధ్య ఈ ఒప్పందం నూతన అధ్యాయాలను తెలుపుతుందని సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎమ్ జోషి వ్యాఖ్యానించారు.

ఉపఖండంలో శాశ్వత శాంతికిది దారి తెయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఉభయ నాయకులు ముఖాముఖి చర్చలు జరపడమే ఒక విజయమని ఆయన అన్నారు.

మీర్జా అఫ్‌జల్ బేగ్

శ్రీమతి ఇందిరా గాంధి, భుట్టోల మధ్య జరిగిన శాంతి ఒప్పందంపట్ల కాంగ్రెస్ (ఆర్) నాయకుడు మీర్జా అఫ్‌జల్ బేగ్ హర్షం ప్రకటించారు.

"ఇండియా పాకిస్తాన్ వివాదం యుద్ధం ద్వారాకాక చర్చలద్వారా పరిష్కారం కావాలన్న నిర్ణయంపట్ల నేను హర్షం వెలిబుచ్చుతున్నాను" అని ఆయన అన్నారు.

ఉభయవర్గాల వైఖరిలో వచ్చిన మార్పు హర్షణీయమని ఆయన అన్నారు.

ఎస్. ఎమ్. బెనర్జి

ఇండియా, పాకిస్తాన్ మధ్య వున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ఇది నాంది అని సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్ ఎమ్. బెనర్జి చెప్పారు.

దీనివల్ల ముందు ముందు చర్చలకు అవకాశం ఏర్పడగలదని ఆయన అన్నారు.

శ్రీ కరుణానిధి

సిమ్లా ఒప్పందం గురించి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి "సంతోషకరమైన వార్తగా వ్యాఖ్యానించారు.

ఈ ఒప్పందం ఆసియా ప్రజల వైఖరిలో మార్పు తెస్తుందని గవర్నరు శ్రీ కె. కె. షా అన్నారు

ఇరుదేశాలమధ్య ఆధారపడకుండా స్వయంగా ముఖాముఖి చర్చలద్వారా సమస్యలను పరిష్కరించుకోవటమే అంగీకరించడం శుభపరిణామం అయిన అన్నారు.

ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు

అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడు సూర్యనారాయణ్ శ్రీమతి గాంధిని, భుట్టోను అభినందించారు.

ఒప్పందం అమలుజరిపే తీరును బట్టి ఉభయ దేశాల భవిష్యత్తు ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం ఉభయ దేశాల మధ్య సర్దుబాటుకు నాంది కాగలదని ఆంగ్లో ఇండియన్ నాయకుడు ఫ్రాంక్ ఆంథోని అన్నారు.

ఉభయ దేశాలమధ్య ఉద్రిక్తత నడగించుకు ఇది తోడ్పడగలదని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. బాలసుబ్రహ్మణ్యం అన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ జి. రామానుజం ఒప్పందంవల్ల హర్షం వెలిబుచ్చారు.

షేక్ అబ్దుల్లా హర్షం

శ్రీనగర్, జులై 3— సిమ్లాలో మంచి ప్రారంభం జరిగినట్లు షేక్ అబ్దుల్లా శిఖరాగ్ర సమావేశం ఒప్పందంపై వ్యాఖ్యానిస్తున్నారు

అయితే "ఇంకా ఎంతో దూరం నడవవలసివుంది" అయన అన్నారు.

ఒప్పందంలో కొన్ని మంచి అంశాలున్నాయని, అయితే ప్రధాన సమస్యలు ఉభయ పక్షాలు పరిష్కరించుకోలేదని అన్నారు.

కొన్ని నిర్ణయాలు చేయడానికి ప్రధాని ఇందిరా గాంధి, ప్రెసిడెంట్ భుటో చెప్పకూడ వుండవచ్చునని. అయితే నిర్ణీత పరిస్థితి ఎదుర్కొనేశక్తి ఉభయులు ప్రదర్శించగలరనే ఆశాభావాన్ని షేక్ అబ్దుల్లా వ్యక్తపరచారు.

దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షులు

శ్రీ బి. నాగిరెడ్డి ఎన్నిక

మద్రాసు, జులై 3— దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలికి 1972-73 సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ బి నాగిరెడ్డి ఎన్నికయ్యారు. శ్రీ రెడ్డి శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ స్థానంలో ఎన్నికయ్యారు.

నిన్న జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో ఈ క్రింది వారు కూడా నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

శ్రీ సుందర్ లాల్‌నహాత, శ్రీ రంగస్వామి ఉపాధ్యక్షులు, శ్రీ డి. వి. ఎస్. రాజు, శ్రీ వి. ఎస్. రామానుజం కార్యదర్శులు.

"సభా కార్యక్రమాల నిర్వహణలో అందరూ బాధ్యత వహించా

వివాదాల పరిష్కారంలో బలప్రయోగానికి స్వస్తి

సిమ్లా శిఖరాగ్ర సమావేశంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం

సిమ్లా, జులై 2—

రెండు దేశాలకు సంబంధించిన సమస్యలను ద్వైపాక్షిక చర్చలద్వారా పరిష్కరించుకొనాలని, మూడవ పక్షం జోక్యాన్ని కోరరాదని నేడిక్కడ ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో పేర్కొన్నారు.

ఉభయ దేశాలమధ్య వివాదాల పరిష్కారానికి, బలప్రయోగానికి స్వస్తిచెప్పాలని రెండు దేశాలు అంగీకరించాయి.

పాకిస్తాన్‌తో అపరిష్కృత సమస్యలన్నింటిని పరిష్కరించుకొనడానికి అనువైన వాతావరణం సృష్టించడానికి ఈ రెండు సూత్రాలు ముఖ్యమైనవని ఇండియా పట్టుబడుతూ వస్తున్నది.

తాము నేటి రాత్రి సంతకాలు చేసిన ఒప్పందం ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సంబంధాలలో "నూతన అధ్యాయానికి" నాంది అని ప్రధాని ఇందిరాగాంధి, ప్రెసిడెంట్ భుట్టో అన్నారు. ఒప్పందంవల్ల ఉభయదేశాల నాయకులు సంతృప్తిని వ్యక్తపరిచారు.

ఈ ఒప్పందంపై ప్రధాని ఇందిరాగాంధి ప్రెసిడెంట్ భుట్టోలు నేటి రాత్రి సంతకాలు చేశారు.

ఉన్నత స్థాయిలో సుదీర్ఘ శాంతి సాధన లక్ష్యంతో ఈ ఒప్పందం అతి ముఖ్యమైనదిగా రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రధాని ఇందిరా గాంధి గౌరవార్థం పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నేటి రాత్రి ఇచ్చిన విందు తరువాత ఉభయదేశాల నాయకులు సమావేశమయ్యారు.

ఈ విందు దాదాపు రెండు గంటలపేపు జరిగింది.

విందు ముగియగానే ఉభయదేశాల నాయకులు 15 నిమిషాలపేపు సమావేశమయ్యారు. ఈ సమావేశంలోనే ఒప్పందం ఖరారైంది.

ఒప్పందం ఖరారైన తరువాత ఉభయ దేశాల నాయకులు తమతమ సంహాదాలను పరిపరిచారు.

తరువాత ప్రధాని ఇందిరాగాంధి కేంద్ర మంత్రివర్గం, రాజకీయ వ్యవహారాల ఉప సంఘం సభ్యులైన శ్రీయుతులు జై. పి. నారాయణ్, వక్రుద్దీన్ అలీ అహ్మద్, జగ్‌జీవన్ రామ్, స్వర్ణ సింగ్‌లతో సంప్రతించారు.

వారు కూడా ఈ విందుకు హాజరయ్యారు.

అప్పుడు ప్రధాని ఇందిరాగాంధి ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి అంగీకరించారు.

ప్రెసిడెంట్ భుట్టో ఇప్పటికే సంతకం చేసిన హిమాచల్ భవన్‌లో రెండు దేశాల నాయకులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఒప్పందంపై నేటి రాత్రి 12.40 నిమిషాలకు సంతకాలు జరిగాయి.

కాశ్మీర్ సమస్యతో సహా అన్ని వివాదాలకు, బలప్రయోగానికి స్వస్తిచెప్పి, సంప్రతింపులద్వారా పరిష్కరించుకొనాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఒప్పందంపై సంతకాలుచేసే సమయంలో కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సభ్యులైన శ్రీయుతులు జగ్‌జీవన్ రామ్, వక్రుద్దీన్ అలీ అహ్మద

పట్టణాలలో మంచినీటి సప్లయికి బృహత్ పథకం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు నిడదవోలు సభలో మంత్రి శ్రీ మాణిక్‌రావు వెలడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నిడదవోలు, జులై 3—

రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో మంచినీటి సప్లయికి బృహత్ పథకాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మంత్రి శ్రీ ఎమ్ మాణిక్‌రావు నిన్న ఇక్కడ మునిసిపల్ ఆఫీసు నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

శాసనమండలికి అసెంబ్లీ నియోజక వర్గంనుంచి ఎన్నుకోబడిన శ్రీ పాలడుగు వెంకట్రావు (కాంగ్రెస్)

రాష్ట్ర శాసనమండలికి శాసన సభనుంచి తిరిగి ఎన్నికైన శ్రీ షంషేర్ బేగ్ (కాంగ్రెస్)

నరసింహం కమిటి సిఫారసులను ప్రభుత్వం అమలుపర్చవలసిందని ప్రభుత్వానికి తొమ్మిది కోట్ల రూపాయల వ్యయం అవుతుందని మున్సిపల్ వ్యవహారాల మంత్రి ప్రకటించారు.

రెండున్నరలక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవ సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. శ్రీరాములు అధ్యక్షత వహించారు.

పురవాసుల సంఘంలో కొన్ని సరిహద్దు వంటివైన మార్పులు తీసుకొని రావడానికి ప్రభుత్వం అంగీకరిస్తున్నట్టు మంత్రి తెలియజేశారు.

నూతన భవనం త్వరగా పూర్తి అయినందుకు ఆయన హర్షం ప్రకటించారు.

మునిసిపల్ కమిషనరు శ్రీ వి. పురపతి రావు వందన సమర్పణ గావించారు.

ఈ సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ దాసిపెడి, కొవ్వూరు సరకారు పురపాలక సంఘాల అధ్యక్షులు హాజరైనారు.

విద్యుత్ బోర్డులో ఉన్నత పదవులు

ప్రమోషనతో భర్తీచేయాలని చీఫ్ కంట్రోలర్‌కు సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 3 — ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి మండలి ఎకౌంట్స్ విభాగంలో వున్న ఆర్థికాధికారుల, అడ్వాన్స్ అకౌంటెన్సీలో ఉత్తీర్ణులు కావడానికి వచ్చే సంవత్సరం మార్చి వరకు అవకాశం ఇవ్వాలని మండలి నాగిరెడ్డి ఉద్యోగుల సంఘం చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ శ్రీ వి. వ్యాపారికి విజ్ఞప్తి చేశారు.

ఈ సంఘంలో ప్రస్తుతి పదవులకు పదోన్నతి మంజూరు చేయాలని అసోసి. ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌సింగ్ విజ్ఞప్తిచేశారు.

అగ్నిబాధితులైన చేనేత చేతి, వృత్తుల వారికి బుణాలు

ప్రభుత్వం ఉత్తర్వు

విజయవాడ, జులై 3 — ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఈ కింది విధంగా తెలియజేశారు:

"చేనేత కాంగ్రెసు కోరినమీదట అగ్నిప్రమాదాలలో ఇండ్లతోపాటు, మగ్గం, తదితర సామగ్రిని కోల్పోయిన చేనేత వారిగ్రామీణులకు, తదితర చేతివృత్తుల వారికి, వారి పరిశ్రమను పునరుద్ధరించుకొనుక్కొని, వృత్తిని కొనసాగించడానికి వీలుగా ప్రతి ఒక్కరికీ అయిదు వందల రూపాయల బుణాన్ని మంజూరు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతనెల 23 వ తేదీన జారీచేసిన ఉత్తర్వులలో జిల్లా కలెక్టర్లకు ఆదేశించింది.

అగ్నిబాధితుల సహాయం కొరకు జిల్లా కలెక్టర్ ఆఫీసులో వుంచిన నిధుల నుంచి ఈ బుణాలను మంజూరు చేయవలసిందని ప్రభుత్వం చెప్పింది.

విత్త విధుల బాధిత వివరంలో జిల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి తెలియచేసి అవసరమైన నిధులను కొరుతూ నివేదికలను పంపుతారు.

వివిధ జిల్లాలలోని అగ్నిబాధితులైన చేనేత, తదితర చేతివృత్తుల ప్రజలు వారి జిల్లా కలెక్టరుగారినుంచి అట్టి బుణాలను పొందడానికి వెంటనే దరఖాస్తులను పెట్టుకోవలసినదిగా కోరుతున్నాను.

"కవికొండల వర్ధంతి"

గుంటూరు, జులై 3—ప్రసిద్ధ కవి శ్రీ కవికొండల వేంకటరావు త్రయీయ వర్ధంతి సభ రాబోవు శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఇక్కడి అరండల్ పేట శాఖకు కె. వి. కృష్ణమూర్తి నిర్వహణలో శ్రీ "అమరేంద్ర" అధ్యక్షతన 'అలనాటి నవయువ కవులు' అధ్యయన జరుగుతుంది.

అగ్నిబాధితులకు సహాయం

కోరుతూ జిల్లా కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్, జులై 3 — అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్రప్రదేశ్ పంపిన కార్యదర్శి శ్రీ పిన్నా వెంకటేశ్వరు ఈ కింది విధంగా తెలియచేశారు:

"అగ్ని బాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి" పత్రిక ద్వారా పేర్కొనబడిన అంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి సమయోచితమైనది, ఉత్తమమైనది. అందరి సహకారం లభించగలిగినది.

విద్యార్థి పరిషత్ కార్యకర్తలు బాధితులకు కార్యకర్తలు తిరిగి. పరిగా ప్రారంభించగానే సహాయ నిధి సమాయచేసి "ఆంధ్రజ్యోతి" పత్రికకు పంపవలసిందిగా అడికారులను ఇచ్చాము.

ప్రభుత్వంచేసే సహాయ కార్యక్రమాలకు సహకారులుగా పత్రికా ప్రతినిధులను చేర్చవలసి అవసరం.

"ఆంధ్రజ్యోతి"వారు తలపెట్టిన ఈమహాయజ్ఞం విజయవంతంగా జరుగవలసిన కోరుతున్నాము."

'ఇంకా వసూలు చేయండి'

దావల్లు, జులై 3— మచిలీపట్నం ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ దావల్లు బ్రాంచి యూ. టి. సెక్రటరీ శ్రీ కర్ల పాలెం మదుసూదనరావు ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్రజ్యోతి" వారు ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి మహోత్కృష్టమయినది. కాని, దురదృష్టవశాత్తు ఆశించినంత ఎక్కువగా ఉదారులు కదలకపోవడం విచారకరం.

ఇక్కడ ఉద్యోగులు, కార్మికులు తమ తరుపు ముందుకువచ్చి తమ శక్తికొలదిన లేకుండా విరాళాలను సమకూర్చవలసిందిగా విజ్ఞప్తిస్తున్నాను."

అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం

కొత్తగూడెం, జులై 3— పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ లోయినపల్లి రామయ్య పంచుగూడెం రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాగా, మర్రిగూడెం, పంచుగూడెం, పోతలగూడెం అనంతరం గ్రామాలను సందర్శించి మొన్న అయా గ్రామాలలోని అగ్నిబాధితులైన 55 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి వందరూపాయలు వంచి పెట్టారు.

ఇటీవల అప్పికట్లలో ప్రాథమిక పాఠశాల భవనానికు గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. ఫోటోలో బాపట్ల సమితి అధ్యక్షులు శ్రీ దొప్పలపూడి సుబ్బారావు, పంచాయతీ సర్పంచ్ శ్రీ కుర్రా అంకినీడు, దాత శ్రీ ఇనుగంటి లక్ష్మీనారాయణను కూడా చూడవచ్చు

ఒంగోలులో నూతన కళాశాల ప్రారంభానికి సన్నాహాలు

లక్షా యాభై వేలు విరాళంగా ఇవ్వడానికి తిమ్మసముద్రం మహిళ సంసిద్ధత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

ఒంగోలులో మొదటి గ్రేడు కళాశాలను ప్రారంభించడానికి లక్షా యాభై వేల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు తిమ్మసముద్రం గ్రామానికి చెందిన శ్రీమతి కరణం నాగరత్నమ్మ తమ సంసిద్ధతను వెల్లడించారు అయితే ఈ కళాశాలకు "వెలిది వెంకటేశ్వర్లు, మంగమ్మ కళాశాల" అని పేరు పెట్టాలని ఆవిడ ఒక షరతు విధించారు

ఈ సంవత్సరంనుంచి ప్రారంభించదలిచిన ఈ కళాశాల స్థాపనకు 20 ఎకరాల భూమి, మరికొన్ని కట్టడాలు సేకరించేందుకు మాజీ మంత్రి శ్రీ ఎన్. చెంచురామనాయుడు, శ్రీ ఎం. భాస్కరరావులతో ఒక కమిటీ ఏర్పడింది.

ఒంగోలు సమితి ప్రెసిడెంటు శ్రీ పి. చెంచయ్య, కొండపి సమితి ప్రెసిడెంటు శ్రీ జి. డి. రామస్వామి చౌదరి ఈ కమిటీలో మిగిలిన సభ్యులు. నాయుడుపాలెంకు చెందిన శ్రీ డి. ఆంజనేయులు కోశాధికారిగా వ్యవహరిస్తారు.

తిమ్మసముద్రానికి చెందిన శ్రీ వెలిది వెంకటేశ్వర్లు భార్య శ్రీమతి మంగమ్మ, తల్లిదండ్రులు శ్రీ కరణం రామయ్య, శ్రీమతి నాగరత్నమ్మల పేరుతో ఒక ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించేందుకు 15 వేల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు సంసిద్ధతను వెలిబుచ్చారు.

"ఆంధ్రజ్యోతి" - రాష్ట్ర అగ్నిబాధితుల సహాయ నిధికి విరాళాలు

వెంటనే పంపాలని తన శాఖలకు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పరిషత్ ఆదేశం

హైదరాబాద్, జులై 3— అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్రప్రదేశ్ పంపిన కార్యదర్శి శ్రీ పిన్నా వెంకటేశ్వర్లు ఈ కింది విధంగా తెలియచేశారు:

"అగ్ని బాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి" పత్రిక ద్వారా పేర్కొనబడిన ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి సమయోచితమైనది, ఉత్తమమైనది. అందరి సహకారం లభించగలిగినది.

విద్యార్థి పరిషత్ శాఖలన్నింటికీ కళాశాలలు తెరచి. పరిగా ప్రారంభించగానే సహాయ నిధి సమాయచేసి "ఆంధ్రజ్యోతి" పత్రికకు పంపవలసిందిగా ఆదేశాలను ఇచ్చాము.

ప్రభుత్వంచేసే సహాయ కార్యక్రమాలకు సహకారులుగా పత్రికా ప్రతినిధులను చేర్చవలసి అవసరం.

"ఆంధ్రజ్యోతి"వారు తలపెట్టిన ఈమహాయజ్ఞం విజయవంతంగా జరుగవలసిన కోరుతున్నాము."

గ్రంథాలయ సంస్థ సిబ్బంది స్థితిగతులు

త్వరలోనే మెరుగుపడనున్నట్టు హైదరాబాద్‌లో మంత్రి శ్రీ దేవానందరావు అభిభాషణ

హైదరాబాద్ జులై 3— ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం పరిషత్ సమావేశం రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో శాసనమండలి సభ్యులు శ్రీ బుచ్చిరాజు అప్పారావు ఇటీవల అమలు జరిపిన వన్నాసవరణ రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ మంత్రి డాక్టరు దేవానందరావు ప్రసంగిస్తూ, జిల్లా గ్రంథాలయ సంస్థల ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంవల్ల గ్రంథాలయోద్యోగుల జీతాలు అందకపోవడం, గ్రంథాలయోద్యోగుల స్థితిగతులు త్వరలోనే మారగలవని అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయోద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ కొలాని కోటేశ్వరరావు అధ్యక్షులు. జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని, పౌర గ్రంథాలయ శాసనంలో కొన్ని మార్పులు జరగవలసి వున్నందున ఆలస్యం జరుగుతున్నదని అన్నారు.

గ్రంథాలయాల శాఖ రిజిస్ట్రార్ డైరెక్టరు అబ్దుల్ మహమ్మద్ గ్రంథాలయాల సంస్థకు జీతాలు మంజూరుకు మూలాధారమైన వన్నారు.

గ్రంథాలయోద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. ఎస్. ప్రకాశం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమానికి అత్యవసరులు సరిగా లభించకపోవడమే కాక, అవి సమకూరకపోవడం దురదృష్టకరమైన విషయమన్నారు.

మంత్రి డాక్టరు దేవానందరావును, శ్రీ కొలాని కోటేశ్వరరావును, అబ్దుల్ మహమ్మద్‌ను సన్మానం చేశారు

రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. గోపీనాథ్ తొలుత స్వాగతం పలుకగా, కార్యదర్శి శ్రీ కె. కృష్ణజీ వివరిలో వందన సమర్పణం చేశారు.

"లాకౌట్ బెదరింపులు మానుకోవాలి"

ప్రైవేటు పరిశ్రమల యజమానులకు మంత్రి శ్రీ అంజయ్య హెచ్చరిక

హైదరాబాద్, జులై 3— ప్రైవేటు రంగంలో వున్న పరిశ్రమ యాజమాన్యవర్గం లాకౌట్ చేస్తామనే బెదిరింపులు మానుకోవాలని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు హెచ్చరించారు.

శ్రీ అంజయ్య నేటి ఉదయం ప్యాసెంజర్ ఫెడరేషన్ కార్మికుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ అలా బెదిరిస్తే సంస్థలను తక్కువదిద్దేందుకు ప్రభుత్వం వెనుకాడదని అన్నారు

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ కె. ఎం. ఖాన్ అధ్యక్షత వహించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ సయ్యద్ రహమత్ అలీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

శ్రీ వుసాలాల్ జాకార్ అతిథులకు స్వాగతం చెప్పారు.

182 అగ్నిబాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నల్లజర్ల సమితి గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జులై 3— పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోపిందరాజు ఇటీవలి అగ్నిప్రమాదంలో పెక్కు ఇళ్లు దగ్ధమైన నల్లజర్ల సమితిలో నిడదవోలు గ్రామాన్ని సందర్శించారు.

స్థానిక తహసీల్దారు శ్రీ జి. దాసిరెడ్డి మూర్తి అగ్నిప్రమాదం కారణంగా నిరాశ్రయులైన 182 కుటుంబాలవారికి విడివిడిగా పంచ రూపాయలవరకు ధన సహాయం చేయుటతోపాటు మూడు వందల రూపాయల మేరకు ఋణాలను మంజూరు చేశారు.

సహకార గృహనిర్మాణ సంస్థ

తాడేపల్లిగూడెం సహకార గృహ నిర్మాణ సంస్థ సభ్యులు వాటాలవారికి ఈ క్రింది వారు సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ పి. హనుమంతరావు, కార్యదర్శి శ్రీ కె. వేంకటేశ్వరరావు, సభ్యులు శ్రీయుతులు జి. వి. రత్నం, వి. ఎస్. రావు, కె. ఆర్. రావు, శ్రీమతి కె. ఆర్. వి.

తంతితిగిలి చోరీ కేసులో అరుగురికి జైలు శిక్షలు

తాడేపల్లిగూడెంలో పోస్టు ఆఫీసు ఇన్స్పెక్టరు శ్రీ అల్లూరి ప్రకాశ్, విజయవాడ పోలీసు ఎస్. ఐ. ఇన్స్పెక్టరు శ్రీ ఎం. హనుమంతరావు తొమ్మిదిమంది అరుగురికి జరిమానా విధించారు. తాడేపల్లిగూడెం, కడియపులంకకు చెందిన ఇద్దరు నిందితులు అరెస్టు చేసినవారిని జ్యుడిషియల్ మజిస్ట్రేటు ఎదుట హాజరు పర్చారు. రాజమండ్రి లోని గౌరవ జ్యుడిషియల్ మజిస్ట్రేటు శ్రీ ఎస్. వెంకటస్వామి గత నెల 27 న అరుగురు నిందితులకు విడివిడిగా అదనపు జరిమానా కింద (4 లు) శిక్షలు విధించారు.

లోమడుహత్యకేసులో ఇద్దరికి యావజ్జీవ జైలు శిక్ష

విశాఖపట్నం జులై 3— శ్రీకాకుళం జిల్లాలో మరో హత్యకేసులో రెండవ అదనపు సెషన్స్ న్యాయమూర్తి శ్రీ కె.ఎస్. నరసింహారావు ఇద్దరికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

మాదాంగి అప్పలనాయుడు, కురుకోట సోమయ్యలకు శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం అప్పలనాయుడుతోటి పూర్వక రామారావు అనే వ్యక్తిని 1969 ఏప్రిల్ 29 వ తేదీన కార్పొరేషన్ పంపేశారు. హత్యకు గురైపోతూవుండగా సోమయ్య నిద్రలేపాడు.

ఆంధ్రజ్యోతి జులై 4, మంగళవారం 5 వ పేజీ

ప్రకాశంగారి స్వగ్రామం యాత్రా కేంద్రంగా మార్పు

శత జయంతి సంఘం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఒంగోలు, జులై 3—

టంగుటూరి ప్రకాశం పంతులుగారి సొంత భూమి విజయస్థంభం వున్న దేవరంపాడు గ్రామాన్ని ఒక యాత్రా కేంద్రంగా మార్చవలెనని "ఆంధ్ర కేసరి" శతజయంతి ఉత్సవాల సంఘం సమావేశంలో సూచించారు

నిన్న ఇక్కడ జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ యు. కె. రే అధ్యక్షతన "ఆంధ్ర కేసరి" శత జయంతి ఉత్సవాల సంఘంవారి సమావేశం జరిగినది.

సమావేశంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ప్రకాశంగారి పేర ఈ జిల్లాలో పెద్ద ఎత్తున శతజయంతి ఉత్సవాలను జరపవలసిన బాధ్యత ఈ జిల్లా వాసులమీద ప్రత్యేకంగా కలదని, ఈ జిల్లా ప్రకాశంగారి జన్మ, మరణాలకు చెందినదని, జిల్లాలో ప్రకాశంగారి పేరు చిరస్థాయిగా నిలవడానికి కాంస్య విగ్రహం నిర్మించడం, హాస్పటల్‌ను నిర్మించవలెనని పూనిందారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజు మాట్లాడుతూ ఒంగోలులో ప్రకాశంగారి పేర విశ్వవిద్యాలయంగా ఒక కార్యక్రమాన్ని చేపట్టి ప్రచారం చేయవలెనని కోరారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఈ జిల్లావాసులైన ప్రజలు ప్రకాశంగారి జీవితాన్ని ప్రచారవలెనని కోరారు.

శ్రీ నూనె పుల్లారావు ఒంగోలు రంగరాయుని చెట్టువద్దగల గృహంలో ప్రభుత్వం వారు ప్రజలకు తెలిపే ఏదో కార్యక్రమాన్ని చేపట్టవలెనని అన్నారు

శ్రీగుండ్లాపల్లి ఆదినారాయణ, శ్రీప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ, ప్రకాశంగారు గ్రామసీమలను స్వర్గధామాలుగా చేయడానికి పల్లెటూరి డెవలప్‌మెంట్ స్కీమును చేపట్టారని, ఆయన ఆశయాలు నెరవేరడానికి తమవంతు కృషి చేయడానికి సంఘం సమాయత్తమవుతుందని చెప్పారు.

బెజవాడ సంఘం సమితి అధ్యక్షులు శ్రీ రొండా రామస్వామిరెడ్డి ప్రకాశంగారి జన్మస్థలమయిన వినోదరాయుడుపాలెంలో మంచి చేయి బావులో అప్పర్ ప్రైమరీ పాఠశాల భవనాన్ని నిర్మించామని, దానికి "ఆంధ్ర కేసరి" టంగుటూరు ప్రకాశం పంతులుగారి పేరును పెట్టడం జరిగిందని, శత జయంతి సందర్భంగా ముఖ్యమంత్రిచేత దానికి ప్రారంభోత్సవం చేయించగలమని వివరించారు.

కేంద్ర కమిటి సభ్యులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య, క్రొవ్విడి లింగరాజు దేవరంపాడు వెళ్ళి విజయ స్థంభాన్ని ప్రకాశంగారి స్థలాన్ని చూచి ప్రకాశంగారి సహధర్మచారిణి శ్రీ పాలూరి విజయదేవమాంబ గృహానికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులను కలుసుకొన్నారు

సమావేశానికి స్థానికులు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి, శ్రీ డి.వి.రమణారెడ్డి, పబ్ కలెక్టరు మొదలయినవారు వచ్చారు, శ్రీ దారా గోపాలాచార్యి వందనసమర్పణం కావించారు.

దుర్బలవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ కృషి

తెలంగాణా పద్మశాలీ సభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జులై 3 — సమాజంలో దుర్బల, వెనుకబడిన వర్గాల వారికి ఇతరులకంగా తోడ్పడడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి యిందిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ జరిగిన తెలంగాణా పద్మశాలి మహాసభ ప్రసంగిస్తూ చెప్పారు

దుర్బల, వెనుకబడిన వర్గాల వారికి అన్నికంగా తోడ్పడడానికి ప్రభుత్వం ఇది వరకే చర్యలు తీసుకోవడం ప్రారంభించిందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తన ప్రణాళికలు, ప్రణాళికలలో చేర్చిన ప్రాజెక్టులు విధులనుండి నిధి మొత్తాలను ప్రత్యేకించడం జరిగిందని అన్నారు

పద్మశాలీలు పెక్కు సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుర్బల వర్గాలకు చెందినవారు కావడంవల్ల వారిని కూడ ప్రభుత్వం తగు విధంగా ప్రోత్సహించవలసిన అవసరం వున్నదన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తంచేశారు.

పద్మశాలీలలో వస్త్రహీన సంఘాలు జరిగివున్న చేనేత పరిశ్రమను ఇతోధికంగా ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఆయన ప్రస్తావించారు

పద్మశాలీలలో పద్మహీన సంఘాలు జరిగివున్న చేనేత పరిశ్రమను ఇతోధికంగా ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఆయన ప్రస్తావించారు

పద్మశాలీ సంఘం అధ్యక్షులు శ్రీ జి. సత్యయ్య పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులకు ముఖ్య అతిథులకు, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు పద్మశాలి రెండువేల మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు.

నిన్న పద్మశాలి చేనేతగాల శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్, శాసనసభ్యులు శ్రీ జి. కోటయ్య, మాజీ శాసనసభ్యులు శ్రీ ఎం. వెంకటస్వామి, శ్రీ ఎంతం పాపయ్య, శ్రీ సి. ప్రభాకర్, శ్రీ రామకృష్ణమూర్తి, శ్రీ ఎం. వెంకటాజు ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ బి. గుడుచరణ్ మహాసభ నివేదిక చదివారు.

తొలుత ఉదయం జరిగిన ప్రతినిధుల సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఆయన ప్రస్తావించారు

సికింద్రాబాద్ బోయ్ స్కౌట్స్ హెడ్ క్వార్టర్స్ భవనంలో నిన్నటి నుంచి జరుగుతున్న తెలంగాణ పద్మశాలీల రెండురోజుల మహాసభకు జంటనగరాల మునిసిపల్ కార్పొరేషన్ మాజీ కమిషనర్ శ్రీ ఎం. రామన్న అధ్యక్షత వహించారు.

అహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ జి. సత్యయ్య పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులకు ముఖ్య అతిథులకు, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు సభకు రెండువేల మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు.

నిన్నటి సభలో రాష్ట్ర చేనేతగాల శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్, శాసనసభ్యులు శ్రీ జి. కోటయ్య, మాజీ శాసనసభ్యులు శ్రీ ఎం. వెంకటస్వామి, శ్రీ ఎంతం పాపయ్య, శ్రీ సి. ప్రభాకర్, శ్రీ రామకృష్ణమూర్తి, శ్రీ ఎం. వెంకటాజు ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ బి. గుడుచరణ్ మహాసభ నివేదిక చదివారు.

తొలుత ఉదయం జరిగిన ప్రతినిధుల సమావేశం సంస్థ నియమ నిబంధనావళిని ఆమోదించింది.

ఆర్. టి. సి. డిపో గుమాస్తాల పరీక్షలు

వెంటనే నిలుపుచేయాలని నేషనల్ యూనియన్ పర్యవేక్షణ అధ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 3— ఆంధ్ర ఆర్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ అత్యవసర సర్వసభ్య సమావేశం అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు అధ్యక్షతన జరిగింది.

ఆర్. టి. సి. యాజమాన్యం ఈనెల తొమ్మిదవ తేదీన నిర్వహించే అసిస్టెంటు డిపో గుమాస్తాల పరీక్షను గురించి దీర్ఘంగా చర్చించింది. పరీక్షలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ఈ జిల్లాలోని కార్మికులను ఉద్యోగంలోనుంచి తొలగించడానికి అవలంబించిన క్రమశిక్షణ చర్యలు రద్దు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

కొత్త వేతనాలను ప్రకటించడంలో జరగుతున్న జాప్యానికి ఆందోళన వ్యక్తం చేశారు.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటస్వామి గత నెల 27 న అరుగురు నిందితులకు విడివిడిగా అదనపు జరిమానా కింద (4 లు) శిక్షలు విధించారు.

సూపర్ బజార్‌లో ఎఫ్. సి. ఐ. బియ్యం

విజయవాడ, జులై 3— ఒకటవ వేతన సంఘం ఇక్కడి సూపర్ బజార్, ఏ. సి. ఏ. బొమ్మ అమ్మే ప్రాంతాలలో ఎఫ్ కలెక్టరు అధ్యక్షతన ఇండియా వారినుంచి కొనుగోలు చేసిన నెలకు నియ్యాల్ని కిలో రు. 1.28 కి విక్రయిస్తున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీ కొలి వెంకట్ రావు తెలియజేశారు.

మార్కెట్‌లో ఈ బియ్యం ధర కిలో రు. 1.40 గా వున్నది.

విజయవాడలో నాటకోత్సవాలు

విజయవాడ, జులై 3— ఇక్కడి దక్షిణ మధ్యరైల్వే ఇన్సిటిట్యూట్ వారు వచ్చే నెల 12 వ తేదినుంచి జరపనున్న ద్వితీయ నాటకోత్సవాల పోస్టర్లను సమావేశాలవారు ప్రవేశ దరఖాస్తులను పంపుకొనే తేదీని పొడిగించారు. ఈ నెల పదవ తేదీలోగా వారి అప్లికేషన్లు ఇన్సిటిట్యూట్ వారికి చేరవలసివున్నది.

మాంటిస్సోరి స్కూల్ ఆదర్శం

విజయవాడ జులై 3— ఇక్కడి పద్మిని మాంటిస్సోరి హైస్కూలు నుంచి మొట్టమొదట పదవ తరగతి పరీక్షలకు ఇంగ్లీషు మీడియంలో 31 మంది విద్యార్థులు హాజరుకాగా 30 మంది కృతార్థులయారు.

దుర్భిక్ష ప్రక్కల మరి అరుగురి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జులై 3— పట్టణంలో గత నెల 30 వ తేదీనాటికి కలరా వ్యాధి వల్ల 58 మంది మరణించారు. 28 వ తేదీనాటికి పట్టణానికి చుట్టుపక్కల గ్రామాలలో పది మందికి వ్యాధి సోకింది. అరుగురు చనిపోయారు. వ్యాధి నిరోధానికి తగిన చర్యలు తీసుకున్నట్టు జిల్లా వైద్యాధికారి తెలియజేశారు.

ఖమ్మం, ఎర్రగుంట, కొత్తగూడెం వంటివి అరుగురు డాక్టర్లు, 15 మంది ఆరోగ్య శాఖ సిబ్బంది, 15 మంది మిడ్ వైఫ్‌లు, ముగ్గురు హెల్త్ విజిటర్లు రాత్రింబవళ్లు సేవలు చేస్తున్నారు.

ఇంతకుముందు కేటాయించిన వెయ్యి రూపాయలకు కాక, మరి వెయ్యి రూపాయలను మందులు కొనుగోలు నిమిత్తం ఆరోగ్య శాఖాధికారులకు ఇచ్చినట్టు ఆర్. డి. ఓ. తెలియజేశారు.

కాలనీలోని అనుమతులు ప్రత్యేక వాడ్డు ప్రారంభించినట్లు, రెండు వందల వైద్య శిబిరాలు, నలుగురు వైద్యాధికారులు ప్యూరోక్సన్ టాబ్లెట్లు ఇస్తున్నట్టు కలెక్టరు పి. ఎ. తెలియజేశారు.

సంస్మరణ

ప్రేమాదరాభిమానములకు మారుపేరు

శ్రీమతి మద్ది మహాలక్ష్మమ్మ

జననం 1885—మరణం 1-7-1972 తెల్లగం.2-00లు

సంస్మరణార్థం

మద్ది సుదర్శనం — కుమారుడు

టి. స్వరాజ్యలక్ష్మి — కుమార్తె

మరియు మనుమలు, మనుమరాండ్రు

శ్రీకాశవాణి

బుధవారం, జులై 5

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 7.15 వి.ఆర్. రోకయ్య: క్లారినెట్. 8.20 హైదరాబాద్ ఎ వలె మా॥ 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.05 వి. ఆర్. రోకయ్య: క్లారినెట్, 1.10 ఎనిమిదింటలు, 1.31 మహిళాసమాజం. సా॥ 5.30 ఎస్. అణ్ణామలై, 6.15 లలితసంగీతం: ఎం. కామేశ్వరరావు, 6.30 శాసనసదస్సులు, 6.45 వెలుగుబాట 6.55 కబుర్లు. 7.15 సంగీతమాలు, 7.45 ఉదికలెట నాటిక, 8.15 లలితసంగీతం: ఎం. కామేశ్వరరావు 9.15 స్పాట్ లైట్, 9.30 వేసవి ప్రోగ్రాం ఆఫ్ టాక్స్, 9.45 సుబ్బలక్ష్మి సంగీత్, 10.00 ఎస్. అణ్ణామలై వాయులిన్.

మద్రాస్ - ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతామృతం. ఎస్. జి. కిట్టప్ప. 7.25 సంగీతమంజరి. 7.45 బూదలూరి కృష్ణమూర్తి శాస్త

పెద్దాపురం మునిసిపాలిటీ

ప్రకటన

1965 నం. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షనులు 81 (1) 114 115, 116, 117, 118 119 క్రింద ఇచ్చిన పన్ను వసూలు చేయుటకు ఆర్డర్ అయినదనుటకు ఎన్ను దీనిపు వసూల చేయుటకు తేదీ పెద్దాపురం మునిసిపాలిటీలో తగ్గ క్రింది షెడ్యూలులో వివరించి చెప్పి ప్రకారము అప్పర్టయినదనుటకు పన్ను వసూలు చేయుటకు పెద్దాపురం మున్సిపల్ కౌన్సిలీ వారు..... ది 27-9-72 వ తేదీ 1 వ నెంబరు 485 తీర్మానము అమోదించి యున్నారు. పదవ తీర్మానము ప్రకారము మున్సిపాలిటీ ఆఫీసులో నెలకు 81 (2) ప్రకారము మునిసిపాలిటీ ఎదుటలో అప్పర్టయినదనుటకు ఎన్ను ది 1-10-72 వ తేదీనుండి వసూల చేయుదలచినారు. అందుచే పెద్దాపురం పురజనులందరికీ యిందు మూలముగా తెలియజేయునది మేమనగా పదవ ఎన్ను నిబంధనలు ఏ క్షితమైన వసతులుగాని, అభ్యంతరములుగాని ఉన్నచో తగు నోటీసు కార్యాలయమున ఆఫీసు వారముల లోపల మున్సిపల్ కమీషనరు వారికి వ్రాత పూర్వకముగా తెలియ జేయవలసినదిగా కోరడమైనది. అట్లు తెలియజేయని యెడల మరి నోటీసేమీ లేకనే తగ్గ క్రింది ఇవ్వబడిన షెడ్యూలు దాలాలా నోటీసేమీ ప్రభుత్వమువారి అనుమతితో జారీచేయబడునదనుగమనిగలరు.

షెడ్యూలు

క్రమ సంఖ్య	వివరము	1.10.72 నుండి కట్టిన ఉదు పన్ను
(1)	(2)	(3)
1.	భూమి, ఇండ్లు, భవనములు, గోదాములు, బోర్డులు, ప్రేయులు వస్త్రత్రములు, కట్టడములు వగైరాలమీద దీపాలంకరణగాని ప్రకటనలకు:	రు.
	ఎ) ఒక చ॥ మీటరు పరిమాణము వరకు	6.00
	బి) ఒక చ॥మీటరు మించి 2.50 చ॥ మీటరు పరిమాణము వరకు	9.00
	సి) ప్రతి అదనపు 2.50 చ॥ మీటర్లకుగాని, అందలి భాగమునకుగాని	9.00
2.	ఎడుటు, గుర్తింపులు, లేక మరి ఏ ఇతర జాహనములు మీదగాని, మనుష్యులేగాని, జంతువు మరి ఏ ఇతర జాహనములలో ఒక భాగము. కాదుగేగాని మోయుటకు దీపాలంకరణకాని ప్రకటనలు:	
	ఎ) 5 చ॥ మీటర్లు పరిమాణము వరకు	36.00
	బి) ప్రతి అదనపు 5 చ॥ మీటర్లు లేదా అంతకు తక్కువ	36.00
3.	జాహనములలో మోయుటకు దీపాలంకరణ ప్రకటన బోర్డులకు:	
	ఎ) 5 చ॥ మీటర్లు పరిమాణము వరకు	60.00
	బి) ప్రతి అదనపు 5 చ॥ మీటర్లు లేదా అంతకంటె తక్కువ	60.00
4.	ఇరువైపుల మనుష్యులుండి మోయుటకే దీపాలంకరణకాని ప్రకటన బోర్డులకు:	
	ఎ) ఒక చ॥ మీటరు విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు	3.00
	బి) ఒక చ॥ మీటరు మించి 2.50 చ॥ మీటర్ల విస్తీర్ణము వరకు ప్రతి ఒక బోర్డునకు	5.00
	సి) ప్రతి అదనపు చ॥మీటరు లేక అందులోనుగల ప్రతి ఒక బోర్డునకు	6.00
	ఇరువైపుల మనుష్యులుండి మోయుటకే దీపాలంకరణల బోర్డులకు:	
	ఎ) ఒక చ॥ మీటరు విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు	12.00
	బి) ఒక చ॥ మీటరు విస్తీర్ణముమించి 2.50 చ॥ మీటర్ల విస్తీర్ణము వరకు గల ప్రతి ఒక బోర్డునకు	18.00
	సి) ప్రతి అదనపు ఒక చ॥ మీటరు లేదా అందలి భాగమునకు	12.00
5.	భూమి, ఇండ్లు, భవనములు, ప్రేయులు, గోదాములు, స్థంభములు, కట్టడములు, వగైరాలమీద దీపాలంకరణగల ప్రకటనలు:	
	ఎ) 0.20 చ॥మీటరు పరిమాణము వరకు	6.00
	బి) 0.20 చ॥మీటరు మించి 0.50 చ॥మీటరు పరిమాణమువరకు	15.00
	సి) 0.50 చ॥మీటరు మించి 2.50 చ॥మీటర్ల పరిమాణమువరకు	18.00
	డి) ప్రతి అదనపు 2.50 చ॥మీటరు లేదా అందలి భాగమునకు	18.00
	గమనిక: ప్రవేశములో లాంతరు స్థలయిస్వత్వాలుగాని, ఆ మాదిరి ఏ ఇతర దారివసములవలనగాని ప్రజలకు తెరపై ప్రదర్శించినను ప్రకటనకు:	
	ఎ) 0.50 చ॥ మీటరు పరిమాణము వరకు	33.00
	బి) 0.50 చ॥ మీటరు మించి 2.50 చ॥ మీటరు పరిమాణము వరకు	36.00
	సి) ప్రతి అదనపు 2.50 చ॥ మీటరు లేక అందలి భాగమునకు	36.00
6.	పీఠములకు అడ్డముగా పైన ప్రేలాడదీయు దీపాలంకరణ లేక ప్రకటనలు:	
	ఎ) ఒక చ॥ మీటరు పరిమాణము వరకు	6.00
	బి) ఒక చ॥ మీటరు మించి 2.50 చ॥ మీటర్లు పరిమాణము వరకు	9.00
	సి) ప్రతి అదనపు 2.50 చ॥ మీటర్లు లేక అందలి భాగమునకు	9.00
	గమనిక: కమీషనరుగారిచే విస్తీర్ణించబడిన ప్రదేశములు వస్త్రగత కాక అయితమునందు చూపబడిన వస్త్ర అదనపు.	
7.	అడ్వర్టయిజరు పేరు కలిగికాని ఒక అట్టిక ఇవ్వబడిన అమ ప్రకటన వ్రాసిగాని గల దీపాలంకరణకాని బోర్డులకు:	
	ఎ) ఒక చ॥మీటరు పరిమాణమువరకు	3.00
	బి) ఒక చ॥మీటరు మించి 2.50 చ॥ మీటర్ల పరిమాణమువరకు	5.00
	సి) ప్రతి అదనపు 2.50 చ॥మీటర్లు లేక అందలి భాగమునకు	5.00
10.	పేలుడుపదార్థం ప్రదేశములో బి బోర్డుల కాకుండా పేలుడు జరుగు ప్రదేశముయొక్క పరిధి ప్రాంతములో ఒకటిన్న, మునిసిపల్ లాంపు పోస్టులకు ఒకటిన్న మొత్తం రెండు బోర్డులకు మించకుండా పెట్టుకొనుటకు పేలుడారుకు పర్మిషను ఇచ్చుటకు (మునిసిపలాంపు పోస్టునకు బోర్డు అగి.చుటకయ్యే అట్టతో సహా)	72.00
11.	అచ్చువేయబడిన ప్రకటనలు ప్రదర్శించుటకుగాను:	
	(ఎ) 60 బై 86 సెం.మీటరు 01.44 సెం.మీటరు మునిటీ తరపున	33.00
	తరువాత వందకు	15.00
	ప్రతి అదనపు వందకు	12.00
	(బి) పై నిబంధనలకు పెద్ద ప్రకటనలకు దామాషా ప్రకారం పెంచిన రేట్లు వర్తించబడును.	

ఎల్. వెంకటేశ్వరరావు,
కమీషనరు.
పెద్దాపురం మునిసిపాలిటీ.

పెద్దాపురం
28-6-72

ఢిల్లీలో వనమహోత్సవం సందర్భంగా శ్రీమతి సరస్వతీ గిరి రాష్ట్రపతి భవనంలోని తోటలో ఒక హామిడి మొక్కను నాటి దానికి నీరు పోస్తున్న దృశ్యం. చిత్రంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కూడా చూడవచ్చు.

సిమ్లా ప్రజలకు ప్రెసిడెంట్ భుట్టో కృతజ్ఞతలు

సిమ్లా, జులై 3—

సుందరమైన సిమ్లా పట్టణంలో తాము వున్న అయిదు రోజులలోను ఇచ్చిన ఆతిథ్యానికి సిమ్లా ప్రజలకు పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో కృతజ్ఞతలు తెలియజేశారు.

సిమ్లా ప్రజలకు ఇచ్చిన సందేశంలో, శ్రద్ధత, కర్తవ్యదాక్షత, ఇబ్బందులు కలిగి నప్పటికీ ఓర్పుతో వ్యవహరించినందుకు సిమ్లా ప్రజలను శ్రీ భుట్టో ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ భుట్టో సందేశాన్ని పాకిస్తాన్ దౌత్య సమ్యాదం ప్రధానాధికారి శ్రీ అలీ అష్రఫ్ యు ఎన్ ఐ విలేకరికి చదివి వినిపించారు.

భారతదేశంలోని కమిలలో వున్న వేలాది యుద్ధ కైదీలను, పౌరులను అమ ప్రతిపత్తి స్థంభింపచేసి తిరిగి పంపుటకు శ్రీ భుట్టో అభినందనలు తెలియజేశారు.

"మన్మర్పిని గురించే మేము ఎక్కువగా ఆలోచిస్తున్నాం. మీ కుటుంబాలు, ఇండ్లు, వాకిళ్లూ ప్రజలందరు మీ క్షేమం పట్ల, మీ మాతృదేశం తిరిగి రావాలని గాఢాసక్తితో వున్నారు" అని శ్రీ భుట్టో తమ సందేశంలో యుద్ధ కైదీలకు తెలియజేశారు.

"మీ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందనడంలో సందేహంలేదు" అని శ్రీ భుట్టో ఆ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ భుట్టోకు సిమ్లాలో ఘనమైన విడ్కోలు

సిమ్లా, జులై 3— గత అర్ధరాత్రి తరువాత పర్యటకాత్మకమైన కాంతి ఒప్పందంపై సంతకం చేసిన తరువాత వేటి ఉదయం పాకిస్తాన్ ప్రెసిడెంట్ జుల్ ఫికర్ అలీ భుట్టో ఇక్కడి ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

ఇక్కడ అంబేరీ హెలిపాడ్ వద్ద ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ యయిత్వాన భారత ప్రతినిధి వర్గం అయితుకు వీడ్కోలు ఇచ్చింది.

భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్‌లో పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో తండ్రితో బయలుదేరి వెళ్ళారు.

వాతావరణం సరిలేనందున ప్రయాణంలో జాప్యం

తుండేషర్ చుట్టుపక్కల ప్రాంతంలో వాతావరణం సరిగా లేనందువలనే ఇదియం తొమ్మిదిన్నర గంటలకు స్వదేశం బయలుదేరవలసిన ప్రెసిడెంట్ భుట్టో ప్రయాణం ఆలస్యమైంది.

పత్రికా గోష్ఠిలో ఆగ్రహించిన భుట్టో

ఇండియాలో తనపై దుష్ప్రచారం సాగుతున్నదట

సిమ్లా, జులై 3— పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ ఫికర్ అలీ భుట్టో ఇక్కడి ఒక ఒకటారి పత్రికా సమావేశాన్ని పూర్తిగా కోల్పోయి ఎర్రబడిన ముఖంతో ఆగ్రహోద్రిక్తుడయ్యారు. ముప్పావుగంట పేపు కొనసాగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ భుట్టో వాళ్లతోటి అయనను ఇటలీ మీద పత్రికా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు రెచ్చిపోయి మరొక విధానంలో తీవ్రదూషణను విగ్గరిగా జవాబు చెప్పారు.

అయన ఉద్రేకంతో రెచ్చిపోయి తనను సరిక్రాయమైన భారతదేశం తొలి రాజకీయవాదు... అన్నలియలు దూషిస్తున్నారు... పార్లమెంటులో కూడా ఈ దూషణలు కొనసాగుతున్నవని అన్నారు.

ఈ దూషణ కేవలం తనను అవమానపాలు చేయడానికి ఉద్దేశించబడినదనీ, ఇదంతా తనకు వ్యతిరేకంగా కొనసాగుతున్న దుష్ప్రచారమని అన్నారు.

ఈ విధంగా దూషిస్తున్నవారు తన కలిసిన్నలు గురించి కూడా ప్రస్తావించి ఉదుగుతున్నదని అయన అన్నారు. పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని చెడగొట్టాలని కాదు కోరుకోవడంలేదని శ్రీ భుట్టో వ్యక్తం చేశారు.

ముందు ద్వింద ప్రమాణాన్ని పాటించలేరని. తనకు దాదాపుగా అది అలవాటులో వున్నదని అయన చెప్పారు. మీకు ఇష్టమున్నా, లేకపోయినా నామాదిరిగా పుండడానికి ప్రయత్నించమని మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు.

కాశ్మీర్ సమస్య మీ దేశ రాజకీయాలలో ఎప్పుడైనా మార్పులు రావడానికి దారితీస్తుందా? అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో సహనాన్ని కోల్పోయి ఉద్రేకానికిలోనై ఈ సమాధానం చెప్పారు.

పాకిస్తాన్‌లో ఇప్పుడు ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడిందనీ, అక్కడి ప్రజల వాతావరణం మెరుగైనదని భుట్టో తెలిపారు. ఇంతకు ముందు తన దేశంలో ఇద్దరు కియతల పాలనలో కొనసాగిన ప్రకాశోరాలాల గురించి ప్రస్తావించారు.

కనీసం అయిదుసంవత్సరాల వరకైనా తన నాయకత్వాన పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు.

తనను మరి మెచ్చినా మెచ్చకున్నా తనలాగా మెజారిటీకి మీరించిన అభిప్రాయ పడాలనీ, అందుకు అవసరమైన శిక్షణ పొందాలని శ్రీ భుట్టో విలేకరులకు సలహా ఇచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీపట్ల, అమె కార్యాలయం తనకు ఎంతో గొప్ప గౌరవం వున్నదని శ్రీ భుట్టో చెప్పారు.

భారతదేశ ప్రజలు తనను దూషిస్తున్నట్లు భావించడం లేదని అయన స్పష్టం చేశారు

సిమ్లా విశిష్టత

సిమ్లా జులై 3— శ్రీమతి ఇందిరా గాంధీ భుట్టోల మధ్య కాంతి ఒప్పందం కుదరడంతో ఉభయ దేశాల ప్రజల భవ్యతకు సంబంధించి విస్ఫురాలు కలుగుతుందని సిమా మరొకసారి చరిత్రకు సాక్షిగా నిలిచింది.

ఇటువంటి చరిత్రాత్మకమైన సమావేశం 1945 జులై ఎనిమిదిన జరిగింది. అప్పుడు లార్డ్ వేవెల్ ఆధ్వర్యాన జరిగిన అఖిలపక్ష సమావేశం, దేశ విభజన కావాలని జిన్నా పట్టుబట్టడంతో మధ్యలో తరగా భగ్నమయింది.

రెండవసారి ప్రధానమైన సమావేశం. 1946లో క్రిప్స్ ఇండియా డొమినియన్ ప్రతిపత్తి గురించి వివిధ నాయకులతో తర్కాలు జరిపినపుడు జరిగింది.

వ్యాపకంగ్యం. దేశవిభజనకు ముందు సిమాలో జరిగిన రెండు సమావేశాలు దేశ విభజనకు నాంది పలికాయి.

కాశ్మీర్ కాంతి కొనం తరువు దేశాలను కలుపుతున్న వేటి ఒప్పందం ఉపఖండంలో శాంతిమార్గానికి పునాదిగా నిలుస్తుంది.

బాపట్లలో కొత్త హెడ్ పోస్టాఫీసు ప్రారంభం

బాపట్ల, జులై 3 — బాపట్లలో కొత్త ప్రధాన తపాలా కార్యాలయానికి గుంటూరు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంటు శ్రీ టి. ముని రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. గుంటూరు డివిజన్‌లో బాపట్ల మూడవ ప్రధాన కార్యాలయం అని అయన అన్నారు. బాపట్ల, రేపల్లె తాలూకాలలోగల 25 పోస్టాఫీసులు ఈ ప్రధాన కార్యాలయం కింద పనిచేస్తాయి.

సొంత రిక్షాలుగల డ్రైవర్లకు లైసెన్సింగ్

రద్దుచేసే ప్రతిపాదన పరిశీలనలో కలదని శాసనసభలో హోంమంత్రి ప్రకటన

"ఆంధ్రజ్యోతి" (ప్రతినిధి) హైదరాబాద్, జులై 3—

సొంత రిక్షాలు గల డ్రైవర్లకు లైసెన్సు వుండాలన్న విధానాన్ని రద్దు చేయవలెనని శాసనసభలో నేడు అన్ని వర్గాల సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. లైసెన్సులులేని రిక్షా డ్రైవర్లను పోలీసులు బెదరిస్తున్నారని, అలా చేయకూడదని అధికారులను ఆదేశించవలసిందిగా మంత్రికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ పి. వి. రమణ ప్రభృతులు అడిగిన ఒక ప్రశ్నకు హోం మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి అయితు సమాధానమిస్తూ సొంత రిక్షాలుగల డ్రైవర్లకు లైసెన్సులు వుండాలన్న విధానాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ప్రకటించారు.

రిక్షాలు అద్దెకు తీసుకొని డ్రైవర్లకంటె స్వంత రిక్షాలుగల డ్రైవర్లకే లైసెన్సులు ఇవ్వడంలో ప్రాధాన్యత నివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియజేశారు.

రిక్షా డ్రైవర్ల సహకార సంఘాలకు లైసెన్సులు ఇచ్చే సమస్యపైన కూడా ప్రభుత్వం త్వరలో నిర్ణయం గైకొనగలదని హోం మంత్రి పేర్కొన్నారు.

మార్చి ఆఖరువరకు రాష్ట్రం మొత్తం మీద లైసెన్సులుగల రిక్షాలు 32 వేల 580 వున్నాయని, కొత్తగా వెల 931 రిక్షాలకు లైసెన్సులు లేవని వెల్లడించారు.

నిజాం భవనాల స్వాధీనం

శ్రీ ఎం. శ్రీనివాసులు రెడ్డి వ్యవస్థాపక ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు సమాధానమిస్తూ, వగరం మధ్యలో 17 ఎకరాల మేరకు విస్తరించుకొనివున్న నిజాం నవాబు కోఠీలో భవనాలను స్వాధీనంచేసుకొనడానికి రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ నిర్ణయించిందని అన్నారు.

గృహనిర్మాణాలకు అర్హత సహాయం చేయగలమని పట్టణాలవద్ద సంస్థ బాగానం చేసినట్లుకూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

వస్తున్నదైన నిజాం నవాబు తన మొత్తం ఆస్తిని స్థిరాలను తన పై అధారపడిన వారందరికీ సహాయకరిగా ఇచ్చివేశారని, ప్రస్తుత నిజాం అతనవాలు, భూమిని అమ్మివేయడానికి ప్రయత్నిస్తున్నారన్న వంగతి నిజమేనా అని ఒక సభ్యుడు అడిగారు.

తనకు ఆ వంగతి తెలియదని, అయితే ఆ తరహాలు స్థలాలపై హక్కుదారులు ఎవరూ లేరన్న సమాధానం మాత్రం తనకు తెలిసి అన్నారు.

అనంతర ప్రశ్నకు సమాధానమిస్తూ పట్టణ ప్రాంతాలలోని భారీస్థలాల నిర్మాణాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసిన తరువాతి, భూములు స్వాధీనం అనివేయవలసిందిగా పురాతన సంస్థానం భూముల స్వాధీనానికి సంబంధించిన అపీళ్లకు అర్జీదారులు పంపించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

కింగ్‌కోఠి భవనాలను స్వాధీనం చేసుకొనడమంటే ప్రతీకగానో, పరోక్షంగానో నిజాం నవాబుకు సహాయం చేయడమేనని ప్రజలు అనుకొంటున్నారని, అందువల్ల ఆ ప్రతివాదనను నిరసించినదని శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి సూచించగా ముఖ్యమంత్రి తిరస్కరించారు.

నిజాం నవాబు భవనాలను ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చివేశారా అని పత్యుదిశాలు అనుగా లేదని ముఖ్యమంత్రి ప్రత్యుత్తరమిచ్చారు.

అలా ఉచితంగా ఇస్తానని నిజాం నవాబు అంటే ప్రభుత్వం సంతోషంతో స్వీకరిస్తుందని అన్నారు.

అభివృద్ధి స్వాధీనంచేసుకొని అందులో అనుమతి దెబ్బకొల్పవలసిన అయిదు సంవత్సరాల క్రితం ప్రభుత్వం అనుకొన్నదనీ, అయితే నిధులు లేనందువల్ల ఆలోచనను విరమించుకొనవలసి వచ్చిందని శ్రీ పి.వి. ప్రకటించారు.

వల్లాడు తాలూకా కారంపూడి సమీపంలో గొప్పదనాన్ని నడపడానికిగాను ఆ సంస్థకు చెందిన అనేక భూములను ప్రయివేటుసంస్థకు అప్పగించే హక్కును శ్రీ ఎం. వాగిరెడ్డి ప్రభృతులు ప్రశ్నించారు.

ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని సమాధానమిస్తూ 30 వేల 273 రూపాయల వ్యయంతో కారంపూడిలో ప్రభుత్వం గొప్పదనాన్ని నెలకొల్పుతుందని అక్కడి మొదట 800 పశువులకు నామకరణం కల్పించడం జరిగిందనీ, అయితే ఇప్పుడు 40 మాత్రమే కలవని అన్నారు.

గొప్పదనాన్ని నడపడానికిగాను దానికి సంబంధించిన భూములను ఒక ప్రయివేటు సంస్థకు కౌలుకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఆ సంస్థ నిర్వహణలో నిజాలైతే తిరిగి అటవీ శాఖకు అప్పగించడం జరుగుతుందని శ్రీ కాకాని ప్రకటించారు.

ఆ భూమిని భూములలేని పేదవారికి ఇవ్వవచ్చునని శ్రీ వాగిరెడ్డి సూచించగా మంత్రి అందుకు నిరాకరించారు.

రాష్ట్రంలో 5 లక్షల అంధులు

శ్రీ డి. వెంకటేశం అడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ అన్సారీ సమాధానమిస్తూ రాష్ట్రంలో సుమారు అయిదు లక్షల మంది అంధులు కలరని, వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడంలేదని అన్నారు.

అంధులకు శరణాలయం నెలకొల్పాలని, వారికి హస్తకళలలో శిక్షణ గరిపవలసిన అవసరం ఉందని మాచిలగా ప్రతిపాదనను పరిశీలించగలమని మంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ వెంకటేశం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఫ్యాక్టరీ కార్మికుల గ్రాట్యుటీ అవసరాన్ని అన్నిటి ప్రపంచంలో ఎక్కువ ఉపయోగకరమైనవి దాతలు లేనందువల్ల అందిత్వం పొగొట్టడానికి రాష్ట్రంలో అటువంటి అవసరాన్ని ఇరిపే ప్రతిపాదన లేదని మంత్రి స్పష్టంచేశారు.

విద్యుత్ శాఖ మంత్రి తరపున హోం మంత్రి శ్రీ కృష్ణమూర్తి అయితు సమాధానమిస్తూ రాష్ట్రంలో విద్యుదుత్పాదన పెంచడానికి కొత్తగా తొమ్మిది జల విద్యుత్ పథకాలను చేపట్టాలని ఆలోచిస్తున్నట్లు తెలియచేశారు.

విశాఖపట్టణంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్

అక్టోబరునుంచి ప్రారంభం కాగలదని సి.ఎస్. శాస్త్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, జులై 3— విశాఖపట్టణం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు పని అక్టోబరునుంచి ప్రారంభమవుతుందని 1973 ఆగస్టువరకు 50 శాతం నిర్మాణం పూర్తయ్యేలా రాష్ట్ర శాఖ పరిశ్రమలాభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి మొన్న పాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

ఇండస్ట్రీస్, బ్యాంకులు ప్రతినిధులు, భారీ పారిశ్రామికవేత్తలు సమావేశం ప్రసంగిస్తూ, ముడిసరుకులను కొన్నట్లయితే పన్నులు చేస్తుందని, షెడ్స్ నిర్మించి అద్దెకు ఇస్తుందని అన్నారు.

ఒక్కొక్క ఇండస్ట్రీకు తమ సంస్థ సహకారాన్ని పరిశీలించి బ్యాంకులకు సంవత్సరాలదని, సహకారం అత్యధికంగా విజయవంతం కాగలదని తృప్తిచేసిన అనంతరం బ్యాంకులు పూర్తి సెల్లుబడి పెడతాయని. యంత్రాలు కొనుగోలుకు బ్యాంకులు అప్పు ఇస్తాయని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

బ్యాంకులు అప్పు ఇవ్వడానికి సిద్ధం కాకపోతే రాష్ట్ర శాఖ పరిశ్రమాభివృద్ధి సంస్థ స్వయంగా అప్పులు ఇస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు

వ్యాపారం విస్తరణ. పొంకేతిక వ్యవహారాలలో తమ సంస్థ శిక్షణ గరపగలదని అయన పేర్కొన్నారు.

సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ అనంత అధ్యక్షత వహించగా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి అధికారుల రికార్డు దాతలాలనుబట్టి 300 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు, 1400 మంది డిప్లమో హోల్డర్లు నిరుద్యోగులుగా వున్నట్లు వెల్లడించారు.

సైన్స్ ప్రాక్టికల్ పరీక్షల రద్దు

ఆంధ్ర యూనివర్శిటీ సంకల్పిస్తున్నదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, జులై 3— సైన్సు కోర్సుల పరీక్షలలో ప్రాక్టికల్సు రద్దు చేయవలెనని ఆంధ్ర యూనివర్శిటీ ఆలోచిస్తున్నట్లు వైస్ ఛాన్సలరు శ్రీ బుల్లయ్య మొన్న పాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

ఆంధ్ర యూనివర్శిటీ కెమిస్ట్రీ శాఖ భవనంలో అయన వారాలపాటు జరిగిన రసాయన శాస్త్రాధ్యాపకుల వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంలో ప్రసంగిస్తూ ఈ విషయంలో అధ్యయన శాస్త్రాల మండలితో యూనివర్శిటీ సంప్రతిస్తున్నట్లు తెలియజేశారు.

విపణివీథి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 3—

వెండి 1 కి. గ్రా	10.00
వెండి 10 గ్రా.	6.15

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

మద్రాసు మార్కెట్టు (ఓపెనింగ్)

మద్రాసు, జులై 3—

వేరుశనగపప్పు	152.00
వేరుశనగనూనె	390.00
వేరుశనగపిండి	42.75
ఆముదం నూనె	315.00

ఆహ్వానము

ఒంగోలు సహకార భూమి తనఖా బ్యాంకు, ఒంగోలు.

పై బ్యాంకుయొక్క "నూతన భవన ప్రవేశ మహోత్సవము" తేది 7-7-72 శుక్రవారం సాయంత్రము 6 గంటలకు ఒంగోలు ట్రంక్ రోడ్డులోని నూతన భవనమందు జరుగును.

ఆంధ్ర రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ G. V. చంద్రశేఖర రెడ్డి, B.A. B.L. గారు భవన ప్రవేశోత్సవము జరిపెదరు.

శ్రీ రొండా నారపరెడ్డిగారు అధ్యక్షత వహించెదరు.

ఒంగోలు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ D. V. రమణారెడ్డిగారు సహకార కెండా ప్రతిష్ఠ జరిపెదరు.

ఒంగోలు భూమి తనఖా బ్యాంకు సహకార సభ్యులెల్లరు ఈ ప్రకటనచే వ్యక్తిగతమైన ఆహ్వానముగా భావించి తప్పక విచ్చేసి ఉత్సవములో పాల్గొని జయప్రదము గావించ ప్రార్థన.

ఇట్లు,
దేవరపల్లి పోలిరెడ్డి,
అధ్యక్షుడు.

ఒంగోలు,
1.7.72.

దక్షిణ మధ్య రైల్వే టెండరు నోటీసు

1-8-1972 తేదీ నుండి ప్రారంభమై ఒక సంవత్సర కాలమునకు ఎస్. ఓ. ఆర్. సికింద్రాబాద్, విజయవాడ మరియు హుబ్లీ రైల్వే డివిజనులలో పిడిపాయింటుగానే నడువనున్న కాంటీనుగా యీయబడు అప్పలమదుల సప్లయిచేయు టకుగాను సీలుచేసిన కవరుల్లో, దక్షిణ మధ్య రైల్వే స్వంతవాడు అయిన శాఖాధికారి అధ్యక్షుని తరపున చీఫ్ కమర్షియల్ మేనేజింగ్ ఎంటెంట్, సికింద్రాబాద్ వారిచే కోరబడుచున్నవి.

2. కంట్రాక్టుయొక్క సుమారు విలువ రు. 26,000/-.

3. టెండరులు మరియు షరతులతో సహా టెండరు వాగములు సెప్ ఒకటికి రు. 5/-లు చెల్లించి చీఫ్ కమర్షియల్ మేనేజింగ్ ఎంటెంట్ కార్యాలయపు కాంటీనింగ్ సెక్షన్, రైలువిలయం పరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-30 నుండి 7.7.1972వ తేదీ గం. 15-00 ల వరకు పొందవచ్చును. దీనికి చెల్లించి పొమ్ము పట్టి పరిస్థితుల ను వాపసు చేయబడును.

4. ఎర్నెస్టుమనీగా రు 650/-లు నగదుగా చీఫ్ కాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి 14-7-1972 తేదీ గా గం. 12.00 లలోగా చెల్లించారని అందుకుగాను పొందిన నగదు రసీదు టెండరుతో పాటు దాఖలుచేయవలయును.

5. టెండర్లు 14-7-1972 తేదీ గం. 12.00 ల వరకు తీసుకొనబడి, తిరిగి 14.7.72 తేదీ గం. 15.00 లకు అప్పటికి హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజింగ్ మేనేజర్.

Pub 144/72-73.

ఆంధ్రజ్యోతి వచిత్ర వారపత్రిక చదవండి.



రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను దగధగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి నున్నితమైన సిల్కు, సింథెటిక్ వస్త్రాలతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

Printed and Publishedby K. L. N Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao.